RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:81 THURSDAY,AUGUST 20,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :81 గురువారం, ఆగష్టు 20, 2026 పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## డిజిటల్ చెల్లింపులు పెరిగినా నగదుకు తగ్గని డిమాండ్

### ప్రపంచంలోనే అత్యధిక కరెన్సీ నోట్లు భారత్‌లోనే.. ఎన్ని కోట్లంటే?




తెలంగాణ పత్రిక ప్రతినిధి: UPI, కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపులు విస్తరిస్తున్నప్పటికీ భారత్‌లో నగదుకు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది. RBI వివరాల ప్రకారం దేశంలో సుమారు 17,600 కోట్ల కరెన్సీ నోట్లు చలామణిలో ఉండగా, ఏటా దాదాపు 3,000 కోట్ల కొత్త నోట్లు ముద్రిస్తున్నారు. దేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నప్పటికీ.. నగదుపై ఆధారపడటం మాత్రం తగ్గడం లేదు. మిగతా2లో

## 20 వేల లంచం..

### ఏసీబీకి అడ్డంగా దొరికిన టౌన్ ప్లానింగ్ అధికారి..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఏసీబీని ఆశ్రయించాలని అధికారులు సూచించారు. తెలంగాణ ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే 944044 6106 వాట్సాప్ నంబర్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చని తెలిపారు. భవన నిర్మాణానికి అనుమతి తీసుకునేందుకు మిగతా2లో

# రైతుల ఆదాయమే లక్ష్యం

### రైతుల ఆదాయాన్ని పెంచడమే బ్యాంకుల లక్ష్యం



తెలంగాణ పత్రిక : స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు కీలక సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని మిగతా2లో

## రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలపై మల్లు రవి స్పందన



పరకాల టికెట్ మళ్లీ రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఇస్తామన్న రేవంత్
ఎన్నికలకు చాలా సమయం ఉండగానే టికెట్ ఎలా ప్రకటిస్తారన్న సుస్మిత
పార్టీలో క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవన్న మల్లు రవి

తెలంగాణ పత్రిక : తెలంగాణ మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేసిన ఘాటు వ్యాఖ్యలు రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర రాజకీయ 2లో



## హైదరాబాద్‌లో భారీగా మత్తు మాత్రల సీజ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో అక్రమంగా కొనసాగుతున్న నైట్రాజెపామ్ మత్తు బిల్లల దందాను పోలీసులు బాహాటంగా రట్టు చేశారు. ప్రత్యేక తనిఖీలు చేపట్టిన పోలీసులు భారీగా నైట్రాజెపామ్ మాత్రలను స్వాధీనం చేసుకుని ఈ దందాతో సంబంధం ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని మిగతా2లో



## రైస్ మిల్లుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు

ఆపేందుకు మిల్లుల యజమానుల యత్నం.!

వివరాలు2లో

## భారీ చిత్రాలకు కొత్త రూల్ 2

- టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో
- పెంచిన టికెట్ వసూళ్లలో 20% సంక్షేమానికి కేటాయింపు
- టీజీఎఫ్‌డీసీ, సినీ కార్మికుల ఫెడరేషన్‌కు ఈ మొత్తం
- నిర్మాతలు ఎగ్జిబిటర్ల నుంచి వసూలు చేయాలని ఆదేశం
- 'పెద్ది', 'రాజాసాబ్' వంటి భారీ చిత్రాలకు ఈ నిబంధన వర్తింపు



## కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై

### హైకోర్టు కీలక వ్యాఖ్యలు..

తెలంగాణ పత్రిక : ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం మిగతా2లో

## కోకాపేటలోని నివాసంలో హరీశ్ రావు హౌస్ అరెస్ట్

- సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రి సందర్శనకు పిలుపునిచ్చిన హరీశ్ రావు
- ముందస్తు జాగ్రత్త చర్యగా హరీశ్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ పత్రిక :మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు కోకాపేట్‌లోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆయన ఇంటి నుంచి బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు. ఈ పర్యటన పిలుపు మిగతా2లో



## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య కేసులో వీడిన మిస్టరీ



- నల్గొండ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య కేసులో వీడిన మిస్టరీ
- అదే పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- టీసీ ఇచ్చిందన్న కక్ష, డబ్బు అవసరం కోసమే హత్య జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణ
- హత్య తర్వాత ఇంట్లో నుంచి రూ.4 లక్షల నగదు చోరీ జరిగినట్లు అనుమానం

2

తెలంగాణ పత్రిక



# రైతుల ఆదాయమే లక్ష్యం

CGTMSE కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

## డిజిటల్ చెల్లింపులు పెరిగినా నగదుకు తగ్గని డిమాండ్..

UPI, కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపులు విస్తరిస్తున్నప్పటికీ భారత్‌లో నగదుకు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది. RBI వివరాల ప్రకారం దేశంలో సుమారు 17,600 కోట్ల కరెన్సీ నోట్లు చలామణిలో ఉండగా, ఏటా దాదాపు 3,000 కోట్ల కొత్త నోట్లు ముద్రిస్తున్నారు. దేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నప్పటికీ.. నగదుపై ఆధారపడటం మాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లకు భారీగా డిమాండ్ కొనసాగుతోంది. ఫలితంగా దేశంలో చలామణీలో ఉన్న కరెన్సీ నోట్ల సంఖ్య ఏకంగా 17,600 కోట్లకు చేరుకుంది. భారత కరెన్సీలో తక్కువ విలువ కలిగిన 1, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు పెద్ద మొత్తంలో చలామణిలో ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) డిప్యూటీ గవర్నర్ శిరీష్ చంద్ర ముర్మ వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం దేశంలో సుమారు 17,600 కోట్ల కరెన్సీ నోట్లు ప్రజల వినియోగంలో ఉన్నాయి.అయితే, ఇది ప్రపంచ వ్యాప్తంగా చెలామణిలో ఉన్న డాలర్ నోట్లు 5600 కోట్ల కంటే ఇవి 3 రెట్లు, యూరో నోట్లు 3000 కోట్లు కంటే 6 రెట్లు అధికం కావడం గమనార్హం. జకార్తాలో జరిగిన బ్యాంక్ ఆఫ్ ఇండోనేషియా క్యాష్ మేనేజ్‌మెంట్ సదస్సులో ఈ వివరాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. ప్రపంచంలోని ఇతర ప్రధాన కరెన్సీలతో పోలిస్తే భారతదేశంలో చలామణిలో ఉన్న నోట్ల సంఖ్య గణనీయంగా ఎక్కువగా ఉండటం ఆసక్తికరంగా మారింది.

**ఏటా 3,000 కోట్ల కొత్త నోట్లు**

భారత్‌లో నగదు లావాదేవీల్లో తక్కువ విలువ కలిగిన నోట్ల వినియోగం అధికంగా ఉండటంతో.. వాటి అవసరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా పాత నోట్లు పాడైపోవడం, వినియోగానికి పనికిరాకపోవడం వంటి కారణాలతో వాటి స్థానంలో కొత్త నోట్లను ముద్రించాల్సి వస్తోంది. =దీ× గణాంకాల ప్రకారం దేశంలో ఏటా దాదాపు 3,000 కోట్ల వరకు కొత్త కరెన్సీ నోట్లు ముద్రిస్తున్నారు. అదే సమయంలో పాడైన, చిరిగిన లేదా వినియోగానికి పనికిరాని సుమారు 2,100 కోట్ల నోట్లను ఏటా ఉపసంహరించి ధ్వంసం చేస్తున్నారు. డిజిటల్ చెల్లింపులు పెరిగినా.. నగదుకు డిమాండ్ ఎందుకు? ఖా×, ఇంటర్నెట్ బ్యాంకింగ్, కార్డులు వంటి డిజిటల్ చెల్లింపు విధానాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ.. దేశంలో నగదు వినియోగం పూర్తిగా తగ్గలేదు. ముఖ్యంగా చిన్న మొత్తాల లావాదేవీలు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపారాల్లో నగదు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తోంది. డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్న సమయంలోనే నగదు చెలామణి కూడా వృద్ధి చెందడం భారత ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఉన్న ప్రాధాన్యతను సూచిస్తోంది. దీంతో ఒకవైపు డిజిటల్ ఎకానమీ విస్తరిస్తుండగా.. మరోవైపు కరెన్సీ నోట్ల అవసరం కూడా కొనసాగుతోంది.

**కరెన్సీ నిర్వహణపై RBI దృష్టి**

నోట్ల ముద్రణ, పాత నోట్ల ఉపసంహరణ, వాటి స్థానంలో కొత్త నోట్లను ప్రవేశపెట్టడం వంటి ప్రక్రియలకు భారీ స్థాయిలో మౌలిక సదుపాయాలు, నిర్వహణ అవసరం అవుతాయి. ఈ నేపథ్యంలో కరెన్సీ నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం, నోట్ల జీవితకాలాన్ని పెంచడం వంటి అంశాలపై =దీ× దృష్టి సారిస్తోంది. డిజిటల్ చెల్లింపుల విస్తరణ కొనసాగుతున్నప్పటికీ.. దేశ ఆర్థిక వ్యవస్థలో నగదు పాత్ర ఇప్పటికీ కీలకంగానే ఉందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## 20 వేల లంచం.. ఏసీబీకి అడ్డంగా దొరికిన టౌన్ ప్లానింగ్ అధికారి..

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఏసీబీని ఆశ్రయించాలని అధికారులు సూచించారు. తెలంగాణ ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే 9440446106 వాట్సాప్ నంబర్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చని తెలిపారు.భవన నిర్మాణానికి అనుమతి తీసుకునేందుకు వెళ్లిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారిణి ఏసీబీకి చిక్కారు. భవన నిర్మాణ అనుమతి ఫైల్‌ను క్లియర్ చేసి, బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్‌తో పాటు వర్క్ కమెన్స్‌మెంట్ లెటర్ జారీ చేసేందుకు రూ.20 వేలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. చార్మినార్ జోన్ పరిధిలోని సంతోష్‌నగర్ సర్కిల్-25లో ఈ ఘటన చోటుచేసుకుంది.సీహెచ్ ప్రభావతి లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన సిటీ రేంజ్-1 ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ నిర్వహించారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 వేలు తీసుకుంటున్న సమయంలో ప్రభావతిని అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి నాంపల్లిలోని ఏసీబీ కేసుల అదనపు ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాలతో ఆమెను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఏసీబీని ఆశ్రయించాలని అధికారులు సూచించారు. తెలంగాణ ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే 9440446106 వాట్సాప్ నంబర్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య కేసులో వీడిన మిస్టరీ

నల్గొండ జిల్లాలో సంచలనం సృష్టించిన ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి హత్య కేసు మిస్టరీ వీడింది. ఈ దారుణ ఘటనకు సంబంధించి, ఆమె పనిచేస్తున్న పాఠశాలలోనే పదో తరగతి చదువుతున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. టీసీ ఇచ్చిందన్న కక్ష, డబ్బు అవసరం రెండూ ఈ హత్యకు కారణంగా పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. కొండమల్లేపల్లిలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ అయిన రూపారెడ్డి (42) గత వారం జేబీ కాలనీలోని తన నివాసంలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆగస్టు 11-12 తేదీల మధ్య జరిగిన ఈ ఘటనలో ఆమె శరీరంపై దుండగులు పదునైన ఆయుధంతో దాదాపు 27 సార్లు పొడిచినట్లు గుర్తించారు. భర్త పని నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ఈ హత్య జరిగింది. ఆమె ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడంతో, అనుమానంతో బంధువులు, సహోద్యోగులు చూడగా విషయం బయటపడింది. ఘటనా స్థలంలో తొలుత ఎలాంటి విలువైన వస్తువులు చోరీకి గురికాకపోవడంతో ఆమెకు తెలిసిన వారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానించారు. ఈ క్రమంలో పదుల సంఖ్యలో అనుమానితులను విచారించారు. చివరకు ఇంటి సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, ఓ బాలుడు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు కనిపించడంతో కేసులో పురోగతి లభించింది. ఫుటేజీ ఆధారంగా కొందరు విద్యార్థులను అదుపులోకి తీసుకుని విచారించగా, ఓ విద్యార్థి నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం. ప్రిన్సిపాల్ తనకు టీసీ ఇవ్వడంతో ఆమెపై కక్ష పెంచుకున్నానని, అదే సమయంలో డబ్బు కూడా అవసరం కావడంతో ఈ హత్యకు పాల్పడినట్లు నిందితుడు చెప్పినట్లు సమాచారం. హత్య అనంతరం ఇంట్లో నుంచి సుమారు రూ.4 లక్షల నగదు కూడా చోరీకి గురైనట్లు తాజా విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థుల ప్రమేయం ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. రూపారెడ్డి కుమారుడి ఫిర్యాదు మేరకు కొండమల్లేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ చిత్రాలకు కొత్త రూల్..

భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరల పెంపు ద్వారా అదనంగా వచ్చే వసూళ్లలో 20 శాతం మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించాలని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ)కు ఇవ్వాలని ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 'పెద్ది', 'రాజాసాబ్', 'మనశంకర వరప్రసాద్ గారు', 'అఖండ 2' వంటి చిత్రాలకు ఇది వర్తించనుంది. ఈ సినిమాల టికెట్ ధరల పెంపుతో వచ్చిన కలెక్షన్‌లో 20 శాతాన్ని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు, టీజీఎఫ్‌డీసీ ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఈ 20 శాతం వాటాను ఎగ్జిబిటర్ల (థియేటర్ల యజమానులు) నుంచి వసూలు చేసి, సంబంధిత ఖాతాల్లో జమ చేయాల్సిన బాధ్యత నిర్మాతలపై ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఇటీవల విడుదలైన భారీ చిత్రాలతో పాటు భవిష్యత్తులో రాబోయే పెద్ద సినిమాలకు కూడా ఈ నిబంధన కచ్చితంగా అమలు చేయాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయంతో సినీ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికి ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ కేసు.. విచారణకు నటి నిధి అగర్వాల్

**హైదరాబాద్, ఆగస్టు 19:** ప్రముఖ నటి నిధి అగర్వాల్‌కి ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో ఈడీ అధికారులు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈడీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో బుధవారం ఈడీ కార్యాలయంలో విచారణకు ఆమె హాజరుకానున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రచారం చేసినట్లు నిధి అగర్వాల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇవాళ ఆమె స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డ్ చేయనున్నారు. బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ప్రచారంలో సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పాత్రపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేస్తున్నారు. మియాపూర్‌కు చెందిన వ్యాపారవేత్త ఫణీంద్ర శర్మ ఫిర్యాదు ఆధారంగా ఈడీ అధికారులు ఈ కేసు నమోదు చేశారు. సెలబ్రిటీలు ప్రకటనల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రమోట్ చేశారని, తద్వారా ప్రజలను అందులో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించారని తన ఫిర్యాదులో ఫణీంద్ర శర్మ పేర్కొన్నారు. ఈ ఎఫ్ఐఆర్‌లో నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీ, ప్రణీత, అనన్య నాగళ్ల పేర్లతో పాటు పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లను ఈడీ అధికారులు చేర్చారు.

## రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలపై మల్లు రవి స్పందన

ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే టికెట్ ఎలా ప్రకటిస్తారంటూ సీఎం వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కొండా మురళికి ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. తన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తే సీఎం రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ముల భాగోతాలు, స్కాములను బయటపెడతానని హెచ్చరించడం ప్రకంపనలు సృష్టించింది. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్న సుస్మిత వ్యాఖ్యలపై పూర్తి సమాచారం తెప్పించుకున్న తర్వాత క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీలో లక్ష్మణరేఖను దాటి ఎవరు ప్రవర్తించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ అంతర్గత వివాదంపై తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ స్పందిస్తూ, పూర్తి నివేదిక ఇవ్వాలని పీసీసీ నాయకత్వాన్ని ఆదేశించారు. మరోవైపు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పందిస్తూ, పార్టీ అధిష్ఠానం నిర్ణయమే అందరికీ శిరోధార్యమని, అనవసర వివాదాలకు ప్రాధాన్యం ఇవ్వబోనని తెలిపారు.

## కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు..

ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయపడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

## కోకాపేటలోని నివాసంలో హరీశ్ రావు హౌస్ అరెస్ట్

మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు కోకాపేట్‌లోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆయన ఇంటి నుంచి బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు. ఈ పర్యటన పిలుపు నేపథ్యంతో తెల్లవారుజాము నుంచే కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. హరీశ్ రావు ఇల్లు విడిచి బయటకు రాకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో వాతావరణం వేడెక్కింది. ఈ ఆకస్మిక పరిణామం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా... హరీశ్ రావు హౌస్ అరెస్ట్ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో భారీగా మత్తు మాత్రల సీజ్

హైదరాబాద్ నగరంలో అక్రమంగా కొనసాగుతున్న నైట్రాజెపామ్ మత్తు బిల్లల దందాను పోలీసులు బాహాటంగా రట్టు చేశారు. ప్రత్యేక తనిఖీలు చేపట్టిన పోలీసులు భారీగా నైట్రాజెపామ్ మాత్రలను స్వాధీనం చేసుకుని ఈ దందాతో సంబంధం ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తూ చట్టవిరుద్ధంగా వైద్య నిబంధనలకు విరుద్ధంగా ఈ మాత్రలను విక్రయిస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ అక్రమ వ్యాపారంలో భాగమైన ముఠా మూలాలను వెలికితీసేందుకు సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. రైస్ మిల్లుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు

## ఆపేందుకు మిల్లుల యజమానుల యత్నం.!

రాష్ట్రంలోని రైస్ మిల్లుల్లో విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎడతెరిపి లేకుండా ఆకస్మిక సోదాలు నిర్వహిస్తున్నారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను వెలికితీసేందుకు అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. అయితే, ఈ సోదాలను నిలిపివేయించేందుకు మరియు అధికారుల చర్యల నుంచి మినహాయింపు పొందేందుకు రైస్ మిల్లుల యజమానులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**-ఫోటోగ్రఫీ రంగం సమాజానికి అద్దం**
**-ఆత్మకూరులో జెండా ఆవిష్కరణ**
**-అధ్యక్షులు వెలిదె లక్ష్మణ్**

**ఆత్మకూర్, ఆగస్టు 19: (తెలంగాణ పత్రిక):**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు వెల్దే లక్ష్మణ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి, ఫోటోగ్రఫీ రంగం ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఫోటోగ్రఫీకి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదన్నారు.



సమాజంలో చోటుచేసుకునే ముఖ్యమైన సంఘటనలను చిత్రాల రూపంలో భద్రపరచడంలో ఫోటోగ్రాఫర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఒక ఫొటో ఒక సంఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను భవిష్యత్ తరాలకు అందించే విలువైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు.వార్తా రంగంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో ఫోటోగ్రాఫర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు నూతన నైపుణ్యాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షు లు వెల్దే లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కక్కెర్ల కమలహా సన్, ఉపాధ్యక్షులు ఓదెల సదానందం, పైడి, కోశాధి కారి వెల్దే మహేందర్, సభ్యులు కోటి, శ్రీను, రాజేష్, అఖిల్, వినయ్, వెంకటేశ్వర్లు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# మంగపేటలో ఘనంగా రక్తదాన శిబిరం

**మంగపేట, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):**

మంగపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగపేట మండల ఫెర్టిలైజర్స్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులు జి. శేఖర్ రావు విజ్ఞప్తి మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో యువకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ క్రాంతి, డాక్టర్ అఖిల పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది. సీహెచ్‌సీ బ్లడ్ బ్యాంక్ పారామెడికల్ సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది ప్రత్యేక సహకారం అందించారు.ఈ సందర్భంగా పలువురు యువకులు, స్థానికులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మొత్తం 15 యూనిట్ల రక్తాన్ని అందించారు. రక్తదానం చేయడం ద్వారా



అత్యవసర సమయంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు, వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన దాతలను



నిర్వాహకులు అభినందించి, శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహేష్ నేత్రదానం

**రాయికల్ మండల ఆగుస్టు 19(తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన అలకుంట మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషాద సమయంలోనూ మహేష్ కుటుంబ సభ్యులు గొప్ప మానవతా నిర్ణయం తీసుకున్నారు.మహేష్ తల్లిదండ్రులు అలకుంట పోచయ్య, లక్ష్మి మరియు సోదరుడు సంతోష్ మహేష్ కళ్లను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. మహేష్ కళ్లను హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ నేత్ర ఆసుపత్రి వైద్య బృందం సేకరించింది.భౌతికంగా మన మధ్య లేకపోయినా మహేష్ కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు ప్రసరించనుంది. అవయవదానం, నేత్రదానం మహాదానం అనే సందేశాన్ని మహేష్ కుటుంబ సభ్యులు తమ చేతల ద్వారా సమాజానికి చాటిచెప్పారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల అవగాహన పెంచుకొని మరణాంతరం తమ కళ్ళను దానం



చేయడానికి ముందుకు రావాలని కోరారు.తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ నేత్రదానానికి ముందుకు



వచ్చిన కుటుంబ సభ్యుల సేవాభావాన్ని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రాజేష్,మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ నర్సయ్య, ఎస్సై సుధీర్ రావు, ఏఎస్సై దేవేందర్, ఫోరెన్సిక్ వైద్యులు శ్రీనివాస్,నరేష్, రాజలింగం,పాపయ్య తదితరులు కుటుంబాన్ని పరామర్శించి అభినందించారు.

## మంగపేట పీహెచ్‌సీలో కేంద్ర బృందం తనిఖీలు

**మంగపేట,ఆగస్టు,19 (తెలంగాణ పత్రిక):**



మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ కేంద్ర బృంద సభ్యులు శ్రీనివాస్, లక్ష్మణ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఆర్‌డీటీ రిజిస్టర్లు, ఆర్‌డీటీ కిట్ల లభ్యతతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను వారు పరిశీలించి, వివరాలను రికార్డు చేసుకున్నారు. అనంతరం సబ్‌యూనిట్ అధికారులు నరసింహారావు, మషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ రవితేజలతో కలిసి రెగులగూడెం, పోచమ్మగూడెం గ్రామాల్లో వారు పర్యటించారు.ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పనులను పరిశీలించడంతో పాటు, సంబంధిత రికార్డులు మరియు రిజిస్టర్లను తనిఖీ చేసి అధికారులకు తగు సూచనలు అందజేశారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఎన్నికల హామీలు అమలు చేయాలి: సిఐటియు



**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 19**

గ్రామ పంచాయతీ కార్మికులను ఎన్నికల హామీ ప్రకారం క్రమబద్ధీకరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం అందించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానం పేరుతో కార్మికులపై తీవ్రమైన పనిభారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**కార్మికుల ముఖ్య డిమాండ్లు:**

ప్రతి నెల వేతనాలను నేరుగా కార్మికుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయాలి. కార్మికులపై జరుగుతున్న రాజకీయ వేధింపులను వెంటనే అరికట్టాలి. ప్రభుత్వ జీవో సంఖ్య 51ని సవరించాలి. అర్హులైన గ్రామ పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. రెండవ వేతన సవరణ సంఘం ఫలాలను వర్తింపజేయాలి. ఆదివారాలు, పండుగ రోజుల్లో వేతనంతో కూడిన సెలవులు ప్రకటించాలి. ఏడాదికి రెండు జతల దుస్తులు, చెప్పులు, కొబ్బరి నూనె అందించాలి. ఈ కార్యక్రమంలో మండల ప్రతినిధులు మురహరి, రఘు, విజయలక్ష్మి, భవాని, మల్లేశ్వరి, యశోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం



**-రూ.16.40 లక్షల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం**
**-95.41 గ్రాముల ఎండీఎంఏ, 50 గ్రాముల ఓజీ కుష్ పట్టివేత**
**-ముగ్గురు డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్.. 16 మంది వినియోగదారులు అదుపులో**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 19 : (తెలంగాణ పత్రిక)**

సైబరాబాద్ పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గచ్చిబౌలి పోలీసులు, ఎస్‌ఓటీ సైబరాబాద్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 95.41 గ్రాముల ఎండీఎంఏ, 50 గ్రాముల ఓజీ కుష్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో 16 మంది డ్రగ్ వినియోగదారులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్ బుధవారం మీడియాకు వెల్లడించారు. పబ్ రోడ్డుపై తనిఖీలు.. 16 మంది వినియోగదారులు



పట్టుబాటు ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్డమ్ పబ్ రోడ్ వద్ద గచ్చిబౌలి పోలీసులు, ఎస్‌ఓటీ బృందాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో డ్రగ్ పెడ్లర్ కొరిపెల్ల యశ్వంత్ సాయి షణ్ముఖ్ 16 మంది వినియోగదారులతో కలిసి పట్టుబడ్డాడు. నిందితుడిని విచారించగా అతనికి ఎండీఎంఏను కేరళకు చెందిన మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్, బెంగళూరుకు చెందిన నవీనా కేడీ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దీంతో ప్రత్యేక పోలీసు బృందాలను కేరళ, బెంగళూరుకు పంపించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు.కేరళలో ఒకరు.. బెంగళూరులో మరొకరు అరెస్ట్ ఆగస్టు 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో యశ్వంత్‌కు 44.41 గ్రాముల ఎండీఎంఏ సరఫరా చేసినట్లు అతడు వెల్లడించాడు. ఈ మాదకద్రవ్యాన్ని 'సామ్' అనే నైజీరియన్ వ్యక్తి నుంచి పొందినట్లు పోలీసుల విచారణలో తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. అదే రోజు బెంగళూరులోని బేగూర్‌లో నవీనా కేడీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె నివాసంలో తనిఖీలు నిర్వహించగా 51 గ్రాముల ఎండీఎంఏ, 50 గ్రాముల ఓజీ కుష్ లభించాయి. ఈ మాదకద్రవ్యాలను కేరళకు చెందిన తన స్నేహితుడు అనేశ్వర్ నుంచి పొందినట్లు నవీనా విచారణలో వెల్లడించినట్లు



పోలీసులు తెలిపారు. రూ.16.40 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం ఈ ఆపరేషన్‌లో మొత్తంగా 95.41 గ్రాముల ఎండీఎంఏ, 50 గ్రాముల ఓజీ కుష్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని డీసీపీలు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని వెల్లడించారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని డీసీపీలు స్పష్టం చేశారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మాదకద్రవ్యాలు లేదా గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే డయల్-100కు లేదా సైబరాబాద్ పోలీసుల వాట్సాప్ నంబర్ 8712663061కు సమాచారం అందించాలని అధికారులు కోరారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని డీసీపీలు తెలిపారు..

# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ







**-పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు**
**-గత పదేళ్లలో రూ.900 కోట్ల రహదారి పనులు.. ప్రస్తుతం రూ.1,700 కోట్ల పనులు మంజూరు**
**-ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి**
**-ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేసేలా చర్యలు**
**-సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు కృషి చేస్తాం**
**-హెచ్ఏఎం విధానంలో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం కాంట్రాక్టర్ భాగస్వామ్యం**
**-సుల్తానాబాద్ మండలంలో రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసినఆర్అండ్‌బీ శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 19 ( తెలంగాణ పత్రిక )

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో బుధవారం రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు
మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేసారు.

**ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ**

పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్లప్పుడూ పెద్దపల్లి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ మొత్తంలో రహదారి పనులు చేపట్టడం లేదన్నారు. హెచ్ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులు చేపడుతున్నామని, నేడు శంకుస్థాపన చేసిన రహదారి పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు.

రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రహదారులు సంక్షేమ పథకాలతో సమానంగా అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని, ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించడంతో రికార్డు స్థాయిలో సాగు నమోదైందని తెలిపారు. నెహ్రూ హయాంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు ఇప్పటికీ సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ**

ప్రభుత్వ విప్ విజయరమణారావు విక్రమార్కుడిలా ప్రజలు, రైతుల కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కఠిన పరిస్థితుల్లోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇటీవల టిమ్స్ ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు విఫలమైన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతుల నుంచి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ**

గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.

ప్రభుత్వ విప్ విజయరమణారావు కృషితో పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్, అవసరమైన ప్రభుత్వ భవనాలు, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. రూ.1,700 కోట్ల రహదారి పనులతో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్నందున గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి సంవత్సరంలో 3,500 ఇళు మంజూరు చేయగా, ప్రస్తుతం మరో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో మహిళలకు అందించిన పావలా వడ్డీ రుణాల పథకాన్ని విస్మరించారని, ప్రస్తుత ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్--రామగుండం గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు.

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ**

గత రెండున్నర సంవత్సరాల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో సుమారు రూ.180 కోట్ల విలువైన హెచ్ఏఎం రహదారి పనులకు నేడు శంకుస్థాపన చేశామన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్దపల్లి బైపాస్ రహదారికి మంజూరు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.82 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను ముఖ్యమంత్రి సహకారంతో త్వరలో విడుదల చేయిస్తామని, ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ రహదారిని పూర్తి చేసి ఆర్అండ్‌బీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

సుల్తానాబాద్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ రహదారి అత్యవసరమని ప్రభుత్వ విప్ తెలిపారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

పెద్దపల్లి నియోజకవర్గానికి కేంద్ర గ్రాంట్లు, నాన్‌ప్లాన్ నిధుల కింద అనేక రహదారులు మంజూరయ్యాయని విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 11 పీఏసీఎస్‌ల సమన్వయంతో నాబార్డ్ రుణం ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

ఒక్క పంట కాలంలోనే పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు చేసి పది రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, సుల్తానాబాద్‌లో కొత్త ఐబీ అతిథి గృహం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ**

రామగుండం నియోజకవర్గానికి మరిన్ని హెచ్ఏఎం రహదారులు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ మంత్రిని కోరారు. హైదరాబాద్--రామగుండం రహదారి నిర్వహణ సక్రమంగా లేదని, ఈ రహదారిని విస్తరించడంతో పాటు అవసరమైతే కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పాతి పెల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









తెలంగాణ పత్రిక
గురువారం
ఆగష్టు 20 2026
కరీంనగర్


# తోటపల్లిలో కొత్తరాతి యుగం ఆనవాళ్లు







**-30కి పైగా గ్రూవ్స్ గుర్తించిన చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్**

**-రాతి పనిముట్ల తయారీ కేంద్రంగా భావిస్తున్న చరిత్ర పరిశోధకులు**

నంగునూరు, ఆగస్టు 19(తెలంగాణ పత్రిక)

కొత్తరాతి యుగం నాటి ఆదిమ మానవుల జీవన విధానానికి సంబంధించిన అరుదైన ఆనవాళ్లు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో వెలుగుచూశాయి. గ్రామంలోని గుడిబండల దేవాలయం బండలపై పురాతన మానవులు రాతి పనిముట్లను నూరేందుకు ఉపయోగించినట్లు భావిస్తున్న గ్రూవ్స్ (రాతిపై ఏర్పడిన నూరుడు గుంతలను) నంగునూరుకు చెందిన ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు.

**రాతి పనిముట్ల తయారీకి ఆనవాళ్లు**

చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, ఇనుప యుగానికి ముందు కొత్తరాతి యుగం (నియోలితిక్ ఏజ్)లో ఆదిమ మానవులు రాతితో వివిధ రకాల పనిముట్లను తయారు చేసుకుని తమ జీవనాన్ని కొనసాగించారు. ముఖ్యంగా రాతి గొడ్డళ్ల వంటి పనిముట్లను తయారు చేసుకోవడంలో భాగంగా వాటిని పెద్ద బండలపై నూరి, పదును పెట్టేవారని భావిస్తున్నారు. తోటపల్లిలోని గుడిబండల దేవాలయం బండలపై ఇలాంటి 30కి పైగా గ్రూవ్స్ కనిపించడం విశేషంగా మారింది. ఈ గాడులు లేదా నూరుడు గుంతలు రాతి పనిముట్ల తయారీ, పదును పెట్టడం లేదా వాటి ఆకృతిని మెరుగుపరచడం వంటి పనులకు ఉపయోగించి ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

**గాడుల పరిమాణాలు ప్రత్యేక ఆకర్షణ**

గుర్తించిన గ్రూవ్స్‌లో పరిమాణాల్లోనూ తేడాలు కనిపిస్తున్నాయి. కొన్ని గాడులు సుమారు 3 సెంటీమీటర్ల పొడవు ఉండగా, మరికొన్ని 30 సెంటీమీటర్ల వరకు పొడవు ఉన్నట్లు గుర్తించారు. వాటి లోతు సుమారు 4--5 సెంటీమీటర్ల వరకు ఉన్నట్లు పరిశోధకుడు తెలిపారు. ఒకే ప్రాంతంలో ఇంత పెద్ద సంఖ్యలో గ్రూవ్స్ ఉండటం ఈ ప్రదేశం సాధారణ నివాస ప్రాంతం మాత్రమే కాకుండా, రాతి పనిముట్ల తయారీ లేదా వాటిని పదును పెట్టే ప్రత్యేక కేంద్రంగా ఉపయోగించబడి ఉండవచ్చనే అభిప్రాయానికి బలం చేకూరుస్తోంది.

**వ్యవసాయం, వేటకు రాతి పనిముట్లు**

కొత్తరాతి యుగంలో మానవ జీవన విధానంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. వేట, ఆహార సేకరణతో పాటు వ్యవసాయం, పశుపోషణ వంటి జీవన విధానాలు అభివృద్ధి చెందాయి. ఈ కాలంలో రాతి గొడ్డళ్లు, రాతి కత్తులు, ఇతర రాతి పనిముట్లు చెట్లను నరికేందుకు, భూమిని సిద్ధం చేసేందుకు, వేటకు సంబంధించిన కార్యకలాపాల్లో ఉపయోగపడేవి. తోటపల్లిలో కనిపిస్తున్న గ్రూవ్స్ ఆ ప్రాంతంలో నివసించిన ప్రాచీన మానవుల సాంకేతిక పరిజ్ఞానం, జీవన విధానం, వృత్తులు గురించి విలువైన సమాచారాన్ని అందించే అవకాశం ఉంది.

**డోల్మెన్ సమాధిని పోలిన ఆకృతి**

ఈ ప్రాంతంలో మరో ఆసక్తికరమైన ఆనవాలు కూడా ఉన్నట్లు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. అక్కడ డోల్మెన్ సమాధిని పోలిన ఆకృతి కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. డోల్మెన్‌లు సాధారణంగా పెద్ద రాతి పలకలను అమర్చి నిర్మించిన ప్రాచీన సమాధి నిర్మాణాలు. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో మెగాలిథిక్ సంస్కృతికి సంబంధించిన డోల్మెన్‌లు, రాతి సమాధులు కనిపిస్తాయి. అయితే తోటపల్లిలోని ఈ నిర్మాణం ఏ కాలానికి చెందినదో, దాని అసలు ఉద్దేశం ఏమిటో నిర్ధారించడానికి పురావస్తు శాస్త్రవేత్తల శాస్త్రీయ పరిశీలన అవసరం.

**వేల ఏళ్ల మానవ ఆవాసానికి సంకేతాలు**

ఒకే ప్రదేశంలో పెద్ద సంఖ్యలో రాతి పనిముట్ల నూరుడు గుంతలు, వాటితో పాటు డోల్మెన్‌ను పోలిన నిర్మాణం కనిపించడం తోటపల్లి ప్రాంతం వేల సంవత్సరాలుగా మానవ కార్యకలాపాలకు కేంద్రంగా ఉండి ఉండవచ్చనే ఆసక్తికరమైన సూచనలను అందిస్తోంది. అయితే ఈ ఆనవాళ్లకు ఖచ్చితమైన కాలనిర్ణయం చేయాలంటే పురావస్తు శాఖ ఆధ్వర్యంలో స్థల పరిశీలన, శాస్త్రీయ తవ్వకాలు, రాతి పనిముట్ల అధ్యయనం, భౌగోళిక--పురావస్తు విశ్లేషణ వంటి పరిశోధనలు జరగాల్సి ఉంది.

**మరిన్ని పరిశోధనలు అవసరం**

తోటపల్లిలో బయటపడిన ఈ ఆనవాళ్లు స్థానిక చరిత్రకే కాకుండా తెలంగాణ ప్రాగైతిహాసిక సంస్కృతిని అర్థం చేసుకోవడానికి కూడా ప్రాధాన్యం కలిగినవిగా భావించవచ్చు. ఈ ప్రాంతంలో ఇంకా కనిపించని ఇతర ఆనవాళ్లు భూగర్భంలో లేదా పరిసర బండలపై ఉండే అవకాశం ఉంది. కాబట్టి పురావస్తు శాఖ, చరిత్ర పరిశోధకులు, విశ్వవిద్యాలయాల పురావస్తు విభాగాలు సంయుక్తంగా తోటపల్లి ప్రాంతాన్ని సమగ్రంగా పరిశీలిస్తే కొత్తరాతి యుగం నుంచి ఇనుప యుగం వరకు ఈ ప్రాంతంలో మానవ జీవన పరిణామానికి సంబంధించిన మరిన్ని ఆధారాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. తోటపల్లి గుడిబండలపై కనిపిస్తున్న ఈ చిన్నచిన్న గాడులు కేవలం రాతిపై ఏర్పడిన గుర్తులు కావు---వేల ఏళ్ల క్రితం అక్కడ జీవించిన మన పూర్వీకుల జీవన విధానం, సాంకేతిక నైపుణ్యం, ఆహార సేకరణ, వ్యవసాయం, వేట, పనిముట్ల తయారీ వంటి అంశాలను మౌనంగా చెప్పే చారిత్రక సాక్ష్యాలు.





# ఎల్-నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

నంగునూరు, ఆగస్టు 19(తెలంగాణ పత్రిక):

ప్రస్తుత వాతావరణ మార్పులు, ఎల్-నినో పరిస్థితుల ప్రభావంతో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనూ, వేసవి కాలంలోనూ నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో నంగునూర్ మండల రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు.

ఆగస్టు 20న ఉదయం 10 గంటలకు నర్మెట రైతు వేదికలో ఈ అవగాహన సదస్సు జరుగుతుందని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల ప్రత్యేక అధికారి శివరంజని తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, ఉపాధి హామీ శాఖల అధికారులు సదస్సులో పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయనున్నారు.



**తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటల సాగు**

వరి సాగుకు అధిక మొత్తంలో నీరు అవసరమయ్యే పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించనున్నారు. ఆయిల్‌పామ్, కందులు, మినుములు, సజ్జ, రాగి, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగతో పాటు కూరగాయల సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.

**ఫామ్ పాండ్లతో వర్షపు నీటి సంరక్షణ**

ప్రతి పొలంలో ఫామ్ పాండ్లు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని అధికారులు సూచించనున్నారు. భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పొదుపు, పంటల సాగులో సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతులపై కూడా చర్చించనున్నారు.

**తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు**

ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో పరిస్థితులకు అనుగుణంగా 3 నుంచి 9 ఎకరాల వరకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. తద్వారా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసి రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలను వివరించనున్నారు.

**“నీటిని పొదుపు చేద్దాం -- ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిద్దాం”**

“తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేద్దాం -- అధిక ఆదాయాన్ని పొందుదాం” అనే నినాదాలతో రైతులను చైతన్యపరచనున్నారు.

మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, రైతు సోదరులు, సోదరీమణులు సదస్సుకు తప్పక హాజరై వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, నీటి సంరక్షణపై అవగాహన పొందాలని మండల ప్రత్యేక అధికారి కోరారు. “నీటి వినియోగాన్ని తగ్గిద్దాం... వరి సాగును పరిమితం చేద్దాం... ఆరుతడి పంటలను ప్రోత్సహిద్దాం!” అనే సందేశంతో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించనున్నారు.

# చెత్త సేకరించే పంచాయతీ ట్రాక్టర్లకు చెత్త డబ్బాలు



దమ్మపేట, ఆగష్టు 18, తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీలో చెత్త సేకరణకు తడి, పొడి చెత్తతో పాటు శానిటరీ చెత్త, హానికర చెత్తను సైతం విధిగా సేకరించాలని ఉద్దేశ్యంతో బుధవారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెత్త సేకరణ బుట్టలను, హ్యాండ్ గ్లౌజులను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీనివాసరావు, దాసరోజు సరిత, బద్దె వెంకటలీల, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు తదితరులతో కలిసి పారిశుధ్య సిబ్బందికి అందజేసి చెత్త సేకరణపై అవగాహన కల్పించి గ్రామస్తులకు సైతం అవగాహన కల్పించాలి అని కోరారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువు, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపి, శానిటరీ చెత్త, హానికర చెత్తను ప్రభుత్వ ఆదేశిత సంస్థలు సేకరించనున్నాయి అన్నారు. పంచాయతీ ట్రాక్టర్ లో చెత్తను సేకరించే సిబ్బందికి క్రింది తెలిపిన విధంగా చెత్తను వేరుగా చేసి గ్రామస్తులు అందించి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి సహకరించాలి అన్నారు. తడి చెత్త : ఆహార వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు, పండ్ల తొక్కలు. పొడి చెత్త: ప్లాస్టిక్, కాగితం, అట్ట ముక్కలు, ఇనుము, గాజు. శానిటరీ చెత్త : డైపర్లు, శానిటరీ ప్యాడ్లు, న్యాప్కిన్స్. హానికర చెత్త : మెడికల్ వ్యర్థాలు, పాడైన ఎలక్ట్రానిక్ వసువులు. పెయింటింగ్ డబ్బాలు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



తానూర్: 19ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. మండలంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోనే మన మండలం మొదటి స్థానంలో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఎంఈఓ వై రమేష్

ఓదెల ఆగస్టు 19 తెలంగాణ పత్రిక



పెద్దపల్లి జిల్లాలోనే విద్యా లో మన ఓదెల మండలం మొదటి స్థానంలో ఉండేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వి ద్యాధికారి వై రమేష్ పేర్కొన్నారు ఈ సంద ర్భంగా ఓదెల మండ లంలో నీ ఉపాధ్యాయు లకు మొదటి కాంప్లెక్స్ సమావేశం. బుధవారం ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మొదటి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎఫ్ ఎల్ ఎన్ క్యాలెం డర్ ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి వై రమేష్ మాట్లాడుతూ విద్యలో ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలో మొదటి స్థానంలో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి పేర్కొన్నారు , సిహెచ్ఎం వి పద్మ మాట్లాడుతూ విద్యా ర్థులలో గణితం, ఇంగ్లీష్ సామర్థ్యాల సాధన కు కృషి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీలు లుగా ఆర్ కవి శ్వర్ , ఎం గట్టయ్య మరియు ఏ. చేరాలు టీచర్లకు ఇంగ్లీష్ మరియు గణితం సామర్థ్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైసంపల్లిలో మహిళా భవనానికి భూమి పూజ



**నంగునూరు, ఆగస్టు 19(తెలంగాణ పత్రిక):**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామ మహిళల సంక్షేమం, అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు సహకారంతో ఈ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మహిళలకు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మహిళా భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, వీవో లీడర్లు, పీఆర్ ఏఈ, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మహిళా భవనం నిర్మాణం పూర్తయితే గ్రామంలోని మహిళలకు అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

# పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో జప్తు చేసిన వాహనాల బహిరంగ వేలం

**-ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు**

**పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 19 ( తెలంగాణ పత్రిక )**
పెద్దపల్లి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడిన (05) వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలు 46(2) టీ ఎస్ ఎక్సైజ్ చట్టం, 1968 , 13(2) సెక్షన్ ఎ.ఎా. ప్రొహిబిషన్ యాక్ట్, 1995 ప్రకారం ప్రభుత్వానికి జప్తు చేయబడ్డాయని, జతీ.చీశీ.322/2018/DPEO/AI, తేది 12.08.2026, జిల్లా ప్రొహిబిషన్ ఌ ఎక్సైజ్ అధికారి, పెద్దపల్లి ఆదేశాల మేరకు ఆగస్టు 20వ తేదీన ఉదయం 11:00 గంటలకు బండారికుంటలోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు ధరావత్తు సొమ్మును డిపాజిట్ చేసి, రసీదు తీసుకోవాలని, ఉదయం 11:00 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ ఌ ఎక్సైజ్ అధికారి, పెద్దపల్లి సమక్షంలో వేలం ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల వారు కార్యాలయ పని వేళల్లో పెద్దపల్లిలోని మద్య నిషేధ (అబ్కారీ) ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సాఠే అడుగుజాడల్లో నడవాలి



**తానూర్:19ఆగస్టు(తెలంగాణ పత్రిక)**
ప్రతి ఒక్కరు సాహిత్య రత్న అన్నాభావుసాఠే అడుగుజాడల్లో నడవాలని సర్పంచ్ శ్రీగిరి అన్నపూర్ణరాము అన్నారు. బుధవారం మండలంలోని సింగాన్ గావ్ గ్రామంలో అన్నాభావుసాఠే 106వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, బాలాజీ, సత్యనారాయణ పటేల్, గ్రామస్తులు, యువకులు, అన్నా భావు కమిటీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌తో రూ.కోటి సైబర్ మోసం



**-పది రోజుల్లోనే బాధితుడికి మొత్తం సొమ్ము పునరుద్ధరణలి**

**-లక్నోకు చెందిన నిందితుడి అరెస్టు.వేగంగా స్పందించిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు**

**రంగారెడ్డి జిల్లా, సైబరాబాద్, ఆగస్టు 19: (తెలంగాణ పత్రిక)**
నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌తో సంస్థ యజమాని పేరును ఉపయోగించి రూ.కోటి సైబర్ మోసానికి పాల్పడిన కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన లిదీపక్ కుమార్ (37)లిను అరెస్టు చేసిన పోలీసులు.. మోసపోయిన మొత్తం రూ.కోటిని సురక్షితంగా రికవరీ చేసి బాధితుడికి పూర్తిగా తిరిగి అందించారు. ఘటన జరిగిన కేవలం పది రోజుల్లోనే నగదును పునరుద్ధరించడం విశేషం. ఈ కేసు వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ వెల్లడించారు. యజమాని పేరుతో నకిలీ వాట్సాప్ ఈ నెల 4న ఓ చీరల విక్రయ సంస్థలో పనిచేస్తున్న అకౌంటెంట్‌కు సంస్థ యజమాని పేరుతో రూపొందించిన నకిలీ వాట్సాప్ ప్రొఫైల్ నుంచి ఆర్థిక లావాదేవీకి సంబంధించిన సందేశం వచ్చింది. ఆ సందేశాన్ని నిజంగానే యజమాని పంపించారని నమ్మిన అకౌంటెంట్.. సంస్థకు చెందిన కరూర్ వైశ్య బ్యాంకు ఖాతా నుంచి రూ.1,00,00,000ను ఇండస్‌ఇండ్ బ్యాంకు ఖాతాకు బదిలీ చేశాడు. అనంతరం తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఫిర్యాదు అందిన వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలిక, ఖాతాల వివరాలు, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు.



మోసపూరితంగా బదిలీ అయిన నగదు రాయల్ మోడా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నిర్వహిస్తున్న కార్పొరేట్ కరెంట్ ఖాతా ద్వారా మళ్లించబడినట్లు గుర్తించారు. ఈ ఖాతాను మోసపూరితంగా వచ్చిన డబ్బును ఇతర ఖాతాలకు తరలించేందుకు మ్యూల్ ఖాతాగా ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. లక్నోలో నిందితుడి అరెస్టు బ్యాంకు లావాదేవీలు, నగదు ప్రవాహం, ఇతర దర్యాప్తు ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుడి ఆచూకీని గుర్తించారు. ఈ క్రమంలో ఆగస్టు 8న లక్నోలో దీపక్ కుమార్‌ను అరెస్టు చేశారు. అనంతరం అతడిని లక్నోలోని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరిచి ట్రాన్సిట్ రిమాండ్ పొందారు. అనంతరం సైబరాబాద్‌కు తీసుకువచ్చి కూకట్‌పల్లిలోని సంబంధిత న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసింది. ఒక్క రోజులోనే న్యాయపరమైన ఉత్తర్వులు పోలీసుల వేగవంతమైన చర్యలు, న్యాయస్థానం సకాలంలో జోక్యం చేసుకోవడంతో మోసపోయిన రూ.కోటిని సురక్షితం చేయగలిగామని సీపీ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి మార్గదర్శకత్వంలో, కూకట్‌పల్లిలోని సంబంధిత న్యాయస్థానం మోసపోయిన మొత్తాన్ని సురక్షితం చేసి పునరుద్ధరించేందుకు అవసరమైన ఉత్తర్వులను ఒక్క రోజులోనే జారీ చేసిందని వివరించారు. దీంతో ఆగస్టు 14న, ఘటన జరిగిన పది రోజుల్లోనే రూ.కోటి మొత్తాన్ని బాధితుడికి పూర్తిగా పునరుద్ధరించినట్లు సీపీ తెలిపారు. ఈ మొత్తాన్ని చట్టబద్ధమైన న్యాయ ప్రక్రియకు అనుగుణంగా బాధితుడికి అందించినట్లు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల కేసులతోనూ సంబంధాలు జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల పోర్టల్ ద్వారా నిర్వహించిన తదుపరి విశ్లేషణలో నిందితుడి బ్యాంకు ఖాతాకు



ఇతర రాష్ట్రాల్లో నమోదైన సైబర్ నేరాల కేసులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మిగిలిన నిందితులను గుర్తించడం, వారి పాత్రలను నిర్ధారించడం, పూర్తి నగదు లావాదేవీల మార్గాన్ని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని సీపీ తెలిపారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎ. మన్మోహన్, ఎస్ఐ శ్రీనివాసులు తమ బృందంతో కలిసి దర్యాప్తు చేశారు. సైబర్ క్రైమ్స్ సైబరాబాద్ డీసీపీ కె. పుష్ప మార్గదర్శకత్వంలో, సైబర్ క్రైమ్స్ సైబరాబాద్ ఏసీపీ ఎ. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది. సైబరాబాద్ పోలీసుల అప్రమత్తత సూచనలు పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని వచ్చే ప్రతి ఆర్థిక అభ్యర్థనను డబ్బు పంపే ముందు ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ మార్గంలో సంబంధిత వ్యక్తిని తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి. వాట్సాప్ సందేశం, ప్రొఫైల్ ఫొటో లేదా డిస్‌ప్లే పేరును మాత్రమే నమ్మి ఆర్థిక లావాదేవీలు చేయకూడదు. వాట్సాప్, ఇతర సందేశ వేదికల ద్వారా వచ్చే తెలియని ఏపీకే ఫైళ్లు లేదా అనుమానాస్పద అనువర్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇన్‌స్టాల్ చేయకూడదు. సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేయాలి. జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల పోర్టల్‌లోనూ వెంటనే ఫిర్యాదు చేయాలి. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బును సురక్షితం చేసి తిరిగి పొందే అవకాశాలు మరింత మెరుగుపడతాయి. డిజిటల్ వేదికల ద్వారా వచ్చే అసాధారణమైన లేదా అత్యవసరమైన డబ్బు బదిలీ అభ్యర్థనల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డబ్బు పంపే ముందు సంబంధిత వ్యక్తిని స్వతంత్రంగా ధృవీకరించుకోవాలని సీపీ డా. ఎం. రమేష్ సూచించారు..

# జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలి: ఏబీవీపీ

**కొత్తగూడెం: ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )**
పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైల్వే స్టేషన్ నుంచి పోస్టాఫీసు వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ప్రాంత కార్యసమితి సభ్యుడు చావా ప్రణీత్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి' (యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ) పరిధిలోకి తీసుకురావాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇందుకు సంబంధించిన జీవో నెం. 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 70 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో విలీనం చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. పాలిటెక్నిక్ విద్య కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితమైనది కాదని, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేసే ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ అని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందించడంలో పాలిటెక్నిక్ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కళాశాలల్లో ఆధునిక ప్రయోగశాలలు, నూతన పరికరాలు, మెరుగైన మౌలిక వసతులు, సరిపడా





బోధనా సిబ్బందిని కల్పించడంతో పాటు పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. డిప్లొమా విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఉన్న లాటరల్ ఎంట్రీ అవకాశాలను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకువచ్చే ముందు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాలు, సాంకేతిక విద్యా నిపుణులతో ప్రభుత్వం విస్తృతంగా చర్చించాలని ప్రణీత్ కోరారు. పాలిటెక్నిక్ విద్య పేద విద్యార్థుల ఇంజనీరింగ్ కలలకు బలమైన పునాది అని, ఈ



వ్యవస్థ బలహీనపడితే వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. జీవో నెం. 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి కొప్పుల శశిధర్, నగర ఉపాధ్యక్షుడు దేవరపల్లి నిఖిల్, నగర సంయుక్త కార్యదర్శి ఓంకార్, చింటూ, వరుణ్, సంతోష్, రవి సుధన్‌తో పాటు అధిక సంఖ్యలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకటేష్ కుటుంబానికి అండగా తెలంగాణ అంబేద్కర్ సంఘం

**మంగపేట, ఆగస్టు 19:(తెలంగాణ పత్రిక)**
ఇటీవల మృతి చెందిన చెరుపెల్లి అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు బేత శ్రీను తమ్ముడు బేత వెంకటేష్ కుటుంబాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ పరామర్శించింది. మండల కార్యదర్శి బోడ రామచంద్రం, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి ఆధ్వర్యంలో బుధవారం చెరుపెల్లి గ్రామంలోని వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సలహాదారు పూజారి సురేందర్ బాబు, సబ్ డివిజన్ ఉపాధ్యక్షులు





మోదుగు బాబు, సీనియర్ నాయకులు బోడ బొ్ౖరయ్య, గొనె కేశవులు, దాసరి ఎల్లయ్య, పుల్లూరి తిరుపతి, చెట్టుపెల్లి ముకుందం, మూగల చంటి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి
-మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్

నంగునూరు, ఆగస్టు 19(తెలంగాణ పత్రిక):





గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనంగా నెలకు రూ.26 వేల చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో వారి దీక్షా శిబిరాలను సందర్శించి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్మికుడు మరణించినప్పుడు చెల్లించే బొంద ఖర్చును రూ.30 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రవికుమార్ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య, మండల అధ్యక్షులు పిల్లి రవీందర్, నాయకులు కనకయ్య, లక్ష్మణ్, కనకవ్వ, లక్ష్మితో పాటు పలువురు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడి విగ్రహం తొలగింపు కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం

-బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, తెలంగాణ పత్రిక



తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న అహంకారానికి, నియంతృత్వ పోకడలకు నిదర్శనమని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమ నాయకుడి విగ్రహాన్ని తొలగించినంత మాత్రాన నర్సంపేట ప్రజల గుండెల్లో ఆయనకు ఉన్న స్థానం, ఆయన జ్ఞాపకాలను చెరిపివేయడం ఎవరి తరమూ కాదని స్పష్టం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబం పుట్టెడు దుఃఖంలో ఉన్న సమయంలో కనీస మానవత్వం లేకుండా ఆయన విగ్రహాన్ని తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని రవి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడి విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ నీచమైన చర్య అని మండిపడ్డారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడని, విగ్రహాన్ని తొలగించినంత మాత్రాన ఆయన జ్ఞాపకాలను ప్రజల మనసుల్లో నుంచి తొలగించడం ఎవరి తరం కాదని అన్నారు. ఈ చర్యను ప్రశ్నించిన తమ పార్టీ నాయకులను అరెస్టు చేసి, నిర్బంధించడం కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విగ్రహాలను తొలగించగలరేమో కానీ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడి జ్ఞాపకాలను తొలగించలేరని రవి గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మత్త శ్రీనివాస్, ఆర్యులు వినయ్ కుమార్, వరుణ్, రిషి కుమార్, సాయి తేజ, భాను, మణిదీప్, శశాంక్, అక్షయ్, వివేక్, సుబియన్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-తెలంగాణ కమ్మ సంఘాల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు శ్రీ రామకృష్ణ ప్రసాద్
-మంగపేట మండల నూతన అధ్యక్షుడిగా తోట రమేష్

మంగపేట, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):





కమ్మ సంఘం మరింత పటిష్టం కావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలంగాణ కమ్మ సంఘాల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కమ్మ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంగవరపు శ్రీ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల క్షేత్రంలో కమ్మ సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు సూరపనేని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాకతీయ కమ్మ సేవా సంఘం మంగపేట మండల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులందరినీ కలుపుకొని సంఘం పటిష్టతతో పాటు సమాజ సేవకు కృషి చేయాలని సూచించారు. అనంతరం సభ్యుల ఏకాభిప్రాయంతో కాకతీయ కమ్మ సేవా సంఘం మంగపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తోట రమేష్, ప్రధాన కార్యదర్శిగా గంగినేని శేషగిరి, కోశాధికారిగా నర్ర శివ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొల్లి పూర్ణచందర్ రావు, బచ్చలకూరి ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా ముత్తినేని నరసింహారావు, ఉప్పలపాటి సత్యనారా యణ, వైట్ల విశ్వనాథం, ప్రచార కార్యదర్శిగా కొడాలి విశ్వనాథ్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా పచ్చ శేషగిరిరావు, వల్లెపల్లి శివప్రసాద్, జాగర్లమూడి నాగేశ్వరరావు, సోమేపల్లి రామకోటేశ్వరరావు, ఆచంట వెంకట శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త గోపాల్‌రావు, జిల్లా నాయకులు నల్లూరి పద్మారావు, ఆచంట ప్రసాద్, సూర్యదేవర కిషోర్‌కుమార్, తాతిని అనిత, దూళిపాల విజయ్, ఉప్పలపాటి ప్రభాకర్, గూడవల్లి శ్రీహరి తదితరులతో పాటు మండలంలోని కమ్మ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ పరిసరాల్లో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం నిరాశ్రయులు, ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులు, వీధి యాచకులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ.. అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. దాతల సహకారంతో నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముంబైకి చెందిన కోమల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించారని పేర్కొన్నారు. వారి కుటుంబానికి సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు--సరళ, కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, వాసాల హరిప్రసాద్, గొంటి నవీన్, పెంట సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

-30 క్వింటళ్ల అక్రమ పి డియస్ బియ్యం సీజ్
-వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

వేములవాడ రూరల్, ఆగస్టు,18, తెలంగాణ పత్రిక.



వేములవాడ రూరల్ మండలం పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడియస్ బియ్యన్ని వట్టెంల గ్రామం లో ఒక గుడిసెలో నిల్వ చేశారు అనే సమాచారం మేరకు గుంట ఎల్లయ్య గుడిసె లో 20 క్వింటల్లా బియ్యం ను మరియు రెండు ఆటో లో తరలిస్తున్న 10 క్వింటల్లా బియ్యం మొత్తం 30 క్వింటల్లా బియ్యం ను మరియు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు. వివరాల ప్రకారం తక్కువ ధర కి పిడిఎస్ బియ్యన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధర కు అమ్ముటకొరకు పిడిఎస్ బియ్యన్ని నల్గొండ వైపు తరలిస్తుండగా ఇద్దరూ వ్యక్తులు వానరసి శ్రీనివాస్, మోతె భాను ప్రసాద్ మరియు గుంట ఎల్లయ్య లను అదుపులోకి తీసుకొని రెండు ఆటో లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. పిడియస్ బియ్యం పెద్ద మొత్తం లో పట్టుకున్న వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ దేవరాజు మరియు సిబ్బందిని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

## బతుకమ్మ తెప్ప నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

-భక్తుల సౌకర్యార్థమే 13వ వార్డులో బతుకమ్మ తెప్ప ఏర్పాటు
-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మున్సిపల్ పాలకవర్గం కృతజ్ఞతలు
-త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచన

వేములవాడ, ఆగస్టు,19, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని కట్టు కాలువ వద్ద బతుకమ్మ తెప్ప నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వార్డు కౌన్సిలర్ మూడపల్లి నిలమ్మతో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సమయంలో మహిళలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకే ఈ తెప్పను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణ అభివృద్ధిలో అన్ని విధాలుగా సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అయన వార్డు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కొండ రాజశేఖర్, కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, కాశ శ్రీనివాస్, ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ ఏఈ అనన్య, టీఓ అన్వేష్ పాల్గొని పనుల వివరాలను పరిశీలించారు. అలాగే కోఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్, సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు సాయిని అంజయ్య, వెదిర రాజేశంలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వానరాని (కోతి) కి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్ రాబర్ట్ ప్రసన్న

మాడుగులపల్లి// నల్గొండ//ఆగస్టు 19:(తెలంగాణ పత్రిక):-



మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో ఒక వానరం రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. కారు ఢీకొనడంతో వానరం అక్కడికక్కడే మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్ వెంటనే స్పందించి, వానరానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. బ్యాండ్ మేళాలు, టపాకాయలతో అంతిమయాత్ర ఘనంగా సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. వానరానికి కూడా మనిషిలాగే గౌరవం ఇచ్చి అంత్యక్రియలు నిర్వహించిన సర్పంచ్ రాబర్ట్ ప్రసన్న తీరుపై గ్రామస్థులు అభినందనలు తెలిపారు. సర్పంచ్ మానవత్వంతో స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బొంగర్ల చక్రపాణి, పందిరి సతీష్, దర్శనం అఖిల్, నకరికంటి చిట్టిబాబు, కొండేటి సైదులు, బొంగర్ల రమేష్, ఆదిముళ్ళ మహేందర్, బొంగర్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోగ్రాం నెంబర్ 119 లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం



చేగుంట ఆగస్టు 19 తెలంగాణ పత్రిక న్యూస్

లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో బుధవారం రోజున తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి గోశాలకు లైన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట అధ్యక్షులు రాజనకు రామచంద్రం మరియు డిస్టిక్ సెక్రెటరీ లింగమూర్తి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి ఆవులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది, మరియు లేగ దూడలకు నట్టల నివారణ మందులను తాగించడం జరిగింది, ఈ యొక్క గోషాల నిర్వాహకులు వారికి నట్టల నివారణ మందులు ఆకలి అగుటకు పౌడర్లు ఆహారం జీర్ణం అగుటకు మందులు పశువులు ఎక్కువగా పాలు ఇవ్వడానికి టానికులు కొత్త రక్తం పుట్టడానికి టానికులు ఎదకు రావడానికి టాబ్లెట్స్ పాల ఉత్పత్తి పెరగడానికి పౌడర్లు మరియు ఇతర మందులు కూడా పంపిణీ చేయడం జరిగినది, ఈ విధంగా ఈయొక్క ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ఆ గోశాల నిర్వాహకులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, మాకు ఎంతో మారుమూల గ్రామం అయినటువంటి ఈ గోషాలకు ఇంతవరకు ఏ లైన్స్ క్లబ్ వారు గానీ ఏ గ్రామస్తులు గాని ఎవరు కూడా ఇక్కడికి రాలేదు మీరే మొట్టమొదటిగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినందుకు మీకు లైన్స్ క్లబ్ చేగుంట వారందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ప్రెసిడెంట్: రాజనకురామ చంద్రం సెక్రెటరీ. బుర్కా నాగరాజు ట్రెజరర్: దుర్గం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటి విడుదల కై కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి....జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 19:(తెలంగాణ పత్రిక):-

కృష్ణానది ఎగువ ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టులలో నీరు వచ్చి చేరుతున్నాయని ఆ క్రమంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటి విడుదలకై కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తేవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామ పరిధిలోని గద్దగూడ తండాలో జాతీయ రైతు సంఘం మహాసభల గురించి రైతులకు వివరించారు. జాతీయ మహాసభ జయప్రదానికి రైతులు స్వచ్ఛందంగా స్పందించటం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు నీటిని విడుదల చేసే ప్రయత్నాలు చేయాలని చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగేటట్లుగా చూడాలని రైతులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ని కోరినారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి జూరాల నారాయణపూర్ ప్రాజెక్టులు నిండినాయని ఇంకా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతున్నందువల్ల నీరు వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సి డబ్ల్యూ సి లో ప్రభుత్వానికి రావాల్సిన నీటి వాటాను రాబట్టేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. ఆయకట్టు ప్రాంతంలో బోర్ల కింద భావుల కింద వరి సేద్యం జరుగుతుందని ఈ క్రమంలో చెరువుల్లోని నీరు తగ్గి భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. అందుకే సాగర్ నీటితో చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని అధికారులు ఆ మేరకు సూచనలు చేయాలని ఆయన కోరారు. ఎల్నినో ప్రభావం వచ్చే సంవత్సరం కూడా ఉంటుందని అందుకే సాగుకు నీటిని విడుదల చేయకుండా మంచినీటి కొరకు వినియోగిస్తామని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలిసిందని వారన్నారు. నీటి కోసం రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలో నల్లగొండ పట్టణంలో జరిగే జాతీయ రైతు మహాసభలకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, గ్రామస్తులు ఉన్నారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

-రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 19:(తెలంగాణ పత్రిక)





సురక్షా తిరంగా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మదీనగూడ నారాయణ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఫిషింగ్, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, రుణ యాప్‌ల మోసాలు, బెట్టింగ్ యాప్‌ల మోసాలు, సామాజిక మాధ్యమాల భద్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిజిటల్ వేదికలను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలు, లింకులు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అత్యవసర పోలీసు సహాయం కోసం 112కు సంప్రదించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డీఐ విజయ్, సైబర్ వారియర్ సూర్యతేజ, పెట్రోల్ కారు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించారు..

# 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత








**-ఇన్‌పుట్ డీలర్లు రైతులకు సాంకేతిక సహాయకులుగా పనిచేయాలి.**

**-ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి.**

**-చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ.**

**-భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.**

**-పెండింగ్ దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి.**

**-జిల్లా కలెక్టర్ అంకిత్. భద్రాద్రి కొత్తగూడెం.**

తెలంగాణ పత్రిక ఆగస్టు 19

చుంచుపల్లి రైతు వేదికలో బుధవారం దేశీ శిక్షణ కోర్సును పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ అంకిత్ డిప్లొమా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇన్‌పుట్ డీలర్లు రైతులకు వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందించే పారా ఎక్స్‌టెన్షన్ ప్రొఫెషనల్స్‌గా కీలకపాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను రైతులకు చేరవేస్తూ, వారి ఆదాయం పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో పంటల మార్పిడి, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు . ఒకే రకమైన పంటలను వరుసగా సాగు చేయడం వల్ల భూసారంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, భూసార పరిరక్షణ, సేంద్రియ కర్బనాన్ని పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా తగిన సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సుమారు 37 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా సూచనలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సుమారు 2,300 చెరువుల్లో 35 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నందున, మట్టి తేమ, భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మండలంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్నందున వ్యవసాయ శాఖ, నీటిపారుదల, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు . రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించే దిశగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇన్‌పుట్ డీలర్లు తమ వ్యాపారంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలని తెలిపారు. దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుడిపాటి విజయభాస్కర్ గోల్డ్ మెడల్, అనగారి కళ్యాణ్ సిల్వర్ మెడల్ సాధించినందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను జిల్లా కలెక్టర్ అంకిత్ తన చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకొని ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూ భారతి, సాదా బైనామా కింద కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. భూ భారతి కింద కార్యాలయానికి వచ్చిన మొత్తం దరఖాస్తులు, స్వీకరించినవి, పరిశీలనలో ఉన్నవి, ధ్రువీకరించినవి, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను రికార్డుల ఆధారంగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా సాదా బైనామా కింద వచ్చిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను దరఖాస్తుల వారీగా పరిశీలించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తు ఎందుకు పెండింగ్‌లో ఉంది, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారు, ఇంకా ఏ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అవసరమైన విచారణ, రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత నివేదికల ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించిన భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా దరఖాస్తులను నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి పరిష్కరించారా, సంబంధిత రికార్డులు, ఆధారాలను పరిశీలించారా, అవసరమైన నివేదికలు తీసుకున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని, ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో భూమికి సంబంధించిన రికార్డులు, హక్కులు, ఇతర సంబంధిత వివరాలను నిశితంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలు లేదా సమాచారం లోపించిన సందర్భంలో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేసి, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి రోజువారీగా వచ్చే ప్రజల సంఖ్య, స్వీకరిస్తున్న దరఖాస్తులు, వాటి నమోదు, పరిశీలన, పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం వస్తున్న దరఖాస్తుల సంఖ్య, పరిష్కారానికి పడుతున్న సమయం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత కాలపరిమితిలో జారీ చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తుల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ భూములు, హక్కులు, ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, వారి దరఖాస్తులను నిబంధనల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . ఏ దరఖాస్తును కూడా అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని, ప్రతి దరఖాస్తును దరఖాస్తుల వారీగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని తహసీల్దార్, సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ ఏవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి కాంగ్రెస్ పార్టీలో చేరికతో గ్రామం మండలం అభివృద్ధి జరిగేనా

ఓదెల ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

ఓదెల సర్పంచ్ సతీష్ కనకిరెడ్డి బుధవారం నలుగురు మంత్రుల సమక్షంలో సుల్తానాబాద్ కు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. సర్పంచిని మంత్రులు పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగుతున్న తరుణంలో మండలంలో మేజర్ గ్రామపంచాయతీ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ఓదెల గ్రామంలో అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసి గెలుపొందారు మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ చేయి జారిపోవడంతో కాంగ్రెస్ పార్టీలో అప్పుడే కలవరం మొదలైందని చాలా విమర్శలు వెలివెతాయి. అంతేకాకుండా రాబోయే ఎన్నికల్లో ఓదెలలో గెలిచిన సర్పంచ్ చక్రం తిప్పుతాడు అని చాలామంది చాలా రకాల విషయాలు ప్రజల్లో వెలువెతాయి అంతేకాకుండా మేజర్ గ్రామపంచాయతీ చేయి పోవడంతో కొంత కాంగ్రెస్ పార్టీ



క్యాడర్ అసహనానికి గురైంది అని చెప్పాలి ఈ తరుణంలో మళ్లీ ఇప్పుడు గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో చాలామందికి ఆచార్యవేసింది అని చెప్పాలి సర్పంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల మండలం గాని గ్రామం గాని అభివృద్ధి చెంది మండలంలో 30 పడకల ఆసుపత్రి సబ్ పోస్ట్ ఆఫీసు ఎంతోమంది నిరుద్యోగులకు ఎంతో మేధస్సు అందించడం కోసం మంచి శాశ్వత గ్రంథాలయం మరియు భవనం ఆయుర్వేదిక్ హాస్పిటల్ అంతేకాకుండా రైల్వే గేటు ప్రజా రవాణాకు అంతరాయం కాకుండా రైల్వే ఫ్లై ఓవర్ అదే కాకుండా మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి అవన్నీటిని పరిష్కరించి గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి పరుస్తారా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది అంతేకాకుండా ఓదెల రైల్వే స్టేషన్ అభివృద్ధికి నోచుకోలేదని విమర్శలు ఎన్నో ఉన్నాయి ఎన్నో చిన్నచిన్న రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ కింద ఎంపిక చేసి అభివృద్ధి చెందుతున్నాయి మన ఓదెల రైల్వే స్టేషన్ ఎంతోమంది ప్రయాణికులు ప్రభుత్వ ఉద్యోగులు ఓదెల మల్లికార్జున స్వామి నీ దర్శించుకోవడానికి జిల్లాల నుంచే కాదు వివిధ రాష్ట్రాల నుంచి అత్యధికంగా భక్తులు వస్తూపోతూ ఉంటారు ఇంత పెద్ద ప్రజా రవాణా ఉన్న రైల్వే స్టేషన్ కు ఇప్పటివరకు ఎందుకు మోక్షం రావడం లేదు ఎందుకు అభివృద్ధి చెందడం లేదని విమర్శలు ఉన్నాయి మరి సర్పంచి కాంగ్రెస్లో కలవడంతో వీటన్నిటిని అమలు చేసి అభివృద్ధి చేస్తారా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుంది దానికి నాయకులే సమాధానం చెప్పాలి అని ప్రజలు అనుకుంటున్నారు!

## ఫోటోగ్రఫీలో మాస్టర్ ఫోటో స్టూడియో ఇరుకుల వీరేశంకు ద్వితీయ బహుమతి

ఓదెల ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి ఫోటో కాంపిటీషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలను కల్చర్, వెడ్డింగ్, ప్రీ వెడ్డింగ్ అనే మూడు విభాగాలుగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రీ వెడ్డింగ్ విభాగంలో ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ మాస్టర్ ఫోటో స్టూడియో ఇరుకుల్ల వీరేశం తన ప్రతిభతో ద్వితీయ బహుమతిని సాధించారు. బహుమతితో పాటు రూ.5,000 నగదు



పురస్కారాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఇరుకుల్ల వీరేశంను పలువురు ఫోటోగ్రాఫర్లు, స్నేహితులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీప్), మాజీ మున్సిపల్ చైర్మన్ తకాళ్లపల్లి రాజేశ్వరరావు, స్థానిక ఎస్సై రవి, ఫోటోగ్రఫీ మాస్టర్లు అనిల్ కుమార్,



శివకుమార్, పీవీఎస్ నాగరాజు, మండల అధ్యక్షులు ముస్తఫా, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్థాయిలో నిర్వహించిన పోటీలో బహుమతి సాధించడం పట్ల వీరేశం హర్షం వ్యక్తం చేశారు. తనకు ప్రోత్సాహం అందించిన ఫోటోగ్రాఫర్లకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి







-ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి.

-ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19:

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి నెల గ్రామ స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరుకాకుండా తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీల భూ సమస్యలకు సంబంధించిన కేసులను పరిశీలించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ ల పై దాడులను అరికట్టడంలో పూర్తిగా సహకరించాలని, క్రైమ్ రేట్ తగ్గేలా , పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేని యెడల కమిషన్ చర్యలకు సిఫారస్సు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు , సభ్యులు పలు సమస్యలపై కమిషన్ కి వివరించారు. ఎస్సి, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నేరుగా అందేందుకు వివిధ సంఘాలు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు రావడం, సమీక్ష జరపడం సంతోషంగా ఉందని, చైర్మన్ సూచనలు, సలహాలతో తాము ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని, కమీషన్ చైర్మన్ సూచించిన సలహాలు, సూచనలను తప్పక పాటిస్తామని తెలిపారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, ఏ ఎస్ పి ఏటూరు నాగారం మనన్ భట్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఆర్ ఓ రవి కుమార్, ఎస్సి అభివృద్ధి అధికారి కొమురయ్య, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీ కమిటీ సభ్యులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, తెలంగాణ పత్రిక

జిల్లాలో భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. భూముల రీ సర్వే ప్రక్రియ, వివిధ అంశాలపై తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వేలో భాగంగా ఇప్పటి వరకు గంభీరావుపేట మండలం శ్రీనివాసపురం, కోనరావుపేట మండలం లచ్చపేట, వేములవాడ మండలం చంద్రగిరి, చందుర్తి మండలం అనంతపల్లి గ్రామాల్లో చేపట్టిన సర్వే పూర్తయిందని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రస్తుతం మరో పది గ్రామాల్లో సర్వే మొదలు పెట్టామని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇప్పటికే సర్వే చేసిన గ్రామాలకు సంబంధించిన రికార్డులు ఆయా మండలాల తహసీల్దార్లకు అందజేయాలని ఆదేశించారు. మిగతా గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ వేగవంతం చేసేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని సూచించారు. భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని సూచించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏ ఏ సర్వే నంబర్ భూముల సమాచారం చేరవేయాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ శాఖల భూముల వివరాలను సంబంధిత శాఖల అధికారులకు అందజేయాలని తెలిపారు. సర్వే కు సంబంధించిన పూర్తి వివరాలు క్షేత్రస్థాయి, రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత

-జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19:



మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయశీలో జిల్లా నిర్భయ ఫండ్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్భయ ఫండ్ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ గా "మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు" - ములుగు జిల్లాలో మహిళలు మరియు బాలికలు సురక్షితంగా, మరింత అనుకూలంగా జీవించడానికి, పని చేయడానికి, చదువుకోవడానికి, ప్రయాణించడానికి, రోజువారి కార్యక్రమాలు స్వేచ్ఛగా పాల్గొనడానికి వీలు కల్పించే మహిళా-స్నేహపూర్వక పట్టణ ప్రదేశాలను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం అని అన్నారు. మహిళలు, బాలికలు భద్రత, రవాణా, ప్రజా ప్రదేశాలు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, నిర్ణయాధికారం వంటి అంశాలకు సంబంధించి తరచుగా ఎదుర్కొనే సవాళ్లను ఈ ప్రాజెక్ట్ గుర్తిస్తుందని తెలిపారు. ములుగు జిల్లాలో మహిళలు బాలికలకు సురక్షితమైనటువంటి నగరాలుగా తీర్చిదిద్దడం కొరకు సమన్నత సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, మహిళల రక్షణకు ప్రాధాన్యత నిచ్చినటువంటి అంశాలను దాంట్లో రూపొందించాలని తెలపడం జరిగింది. ఈ పైలట్ చొరవ ద్వారా, స్థానిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలు, పౌర సంఘాలు మరియు ఇతర వాటాదారులు కలిసి పని చేసి, మహిళలు మరియు బాలికలు ఎదుర్కొంటున్న అడ్డంకులను గుర్తించి, ఆచరణాత్మకంగా, స్థానికంగా సంబంధిత పరిష్కారాలను అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రధానంగా ప్రజా మౌలిక సదుపాయాలు, భద్రతా యంత్రాంగాలు, అందుబాటు, అవగాహన, పట్టణ ప్రణాళిక మరియు పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం మొదలైన అంశాలు మహిళల నైపుణ్యాన్ని పెంచుతాయని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లాలోని మహిళలు బాలికల సురక్షిత అవసరాలను గుర్తించి వాటిపైన ప్రాణాలికలు ప్రతిపాదనలను తయారు చేయడం జరిగింది. ఇట్టి ప్రణాళికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని ప్రభుత్వ అనుమతితో తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమలో జిల్లా సంక్షేమ అధికారి- ఈపీ. ప్రేమలత, కిషోర్ కుమార్ డిఎస్పి, తాకూర్ ఈశ్వర్ సింగ్- జిల్లా రవాణా అధికారి, సంపత్- మున్సిపల్ కమిషనర్ ములుగు, సూర్య కిరణ్- టూరిజం అసిస్టెంట్ మేనేజర్, రమాదేవి- డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, లావణ్య- సెంటర్ అడ్మిన్ సఖి కేంద్రం, జె ఓంకార్- జిల్లా బాలల పరిరక్షణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పొత్కపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



ఓదెల ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో శ్రీ ఓదెల మల్లికార్జున స్వామి ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓదెల మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రెడ్డి రజనీకాంత్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే సమాజ సేవలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఫోటోగ్రఫీ రంగం ప్రాధాన్యతను, ఫోటోగ్రాఫర్ల సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, కోశాధికారి రావుల రాజు గౌడ్, సభ్యులు రంగు చందు గౌడ్, లల్లు, శ్యామ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మీరా షహర్ మేర హక్ - మోహనత్‌కి హాత్"



రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 19 తెలంగాణ పత్రిక.

జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చీబ్, జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ మనీష్ శర్మ, రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ హమ్మద్,భవ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జిక్కిడి శివచరణ్ రెడ్డి,నా ఆదేశాల మేరకు " బెటర్ సిటీస్" కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ పట్టణంలో కాన్ఫరెన్స్ పోస్టర్ లాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండగళ్ల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. "అర్బన్ పాలిటిక్స్ – మేర సహార్ మేర హక్, మెహనత్‌కి హత్ అనే నినాదంతో జరిగిన ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో అర్బన్ ప్రాంతాల్లోని రోజువారి కార్మికుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా కిందివర్గాల సమస్యలపై యువజన కాంగ్రెస్ గలమెత్తింది. సఫాయ్ కార్మికులు, గరేజ్ కార్ఘర్ కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, ఆటో మరియు ఈ రిక్షా డ్రైవర్‌లు , రేడి పత్రి విక్రేతలు, గిగ్ వర్కర్‌లు అర్బన్ రీజియన్ డివిజన్లలో ఈ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు చందు యాదవ్, కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మహేష్ యాదవ్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కుల కోసం యువజన కాంగ్రెస్ భవిష్యత్తులో కూడా పోరాటాలు చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## మొరం తవ్వకాలు నిలిపివేయాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 19.



కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంకు వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న బసవేశ్వర్ గుట్ట వద్ద మొరం తవ్వకాలను అక్రమంగా చేపడుతున్నారని బసవేశ్వర ఆలయ కమిటీ సభ్యులు గుత్తే దారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బసవేశ్వర్ ఆలయంకు భక్తులకు వెళ్లే దారిని ఉంచకుండా అక్రమార్కులు మొరం తవ్వకాలు చేపడుతున్నారని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ మధుకు వినతి పత్రం అందజేశారు. వెంటనే బసవేశ్వర్ మందిర్ సంబంధించిన భూమిని కాపాడి గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎమ్మార్వో కోరారు. వెంటనే మొరం తవ్వకాలు నిలిపి వేయాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.

# సమీకృత వ్యవసాయంతోనే అధిక లాభాలు



ముధోల్: 19ఆగస్టు(తెలంగాణ పత్రిక)

రైతులు సమీకృత వ్యవసాయంపై దృష్టి పెడితే అధిక లాభాలు సాధించవచ్చని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ కే. సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలో తరోడా గ్రామ శివారులో రైతు ఒకే భూమిలో సాగుచేస్తున్న సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన పరిశీ లించారు.రైతు వ్యవసాయ పంటల తో పాటు చేపల పెంపకాన్ని స్వ యంగా చూసి ఎదుగుదల, ఆహారా న్ని అందిస్తున్న విషయాలను తెలు సుకున్నారు.వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు వివిధ అను బంధ కార్యకలాపాలను సమన్వ యం చేసుకుంటూ రైతు చేపడు తున్న విధానాన్ని ఆయన పరిశీలిం చి వివరాలు అడిగి తెలుసుకున్నా రు. సమీకృత వ్యవసాయ విధానం ద్వారా రైతులు తమ భూమిని సమర్థవంతంగా వినియోగించు కోవడంతో పాటు వ్యవసాయంపై ఆధారపడిన ఆదాయ వనరులను పెంచుకునే అవకాశం ఉంటుందన్నా రు. ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల న్నారు.అంతకుముందు గ్రామపం చాయతీ కార్యాలయాన్ని పరిశీలిం చి హరితవనోత్సవంలో భాగంగా మొక్కను నాటారు. ఈయన వెంట డిఆర్డివో విజయలక్ష్మి, ఎంపీడీవో లవ కుమార్,డిఎల్పీవో లక్ష్మణ్, సర్పంచ్ అరీపొద్దీన్, ఏపీవో శిరీ ష,పంచాయతీ కార్యదర్శి అమిత, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ లుతోపాటు తదితరులున్నారు.



# నకిలీ నా కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలి

-ఆదివాసి సంక్షేమ పరిషత్

వెంకటాపురం.( నూగురు ). ఆగస్టు 19 :

తెలంగాణ పత్రిక :



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నకిలీ నా కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని వెంకటాపురం మండల తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు నకిలీ నా కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిని గుర్తించి రద్దు చేయాలన్నారు . నకిలీ ST ధ్రువీకరణ పత్రాల ద్వారా ఆదివాసులకు ఉద్యోగ పరంగా, రాజకీయంగా ,ఆర్థికంగా అభివృద్ధి పరంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పొందిన ఉద్యోగాలు, విద్యా ప్రవేశాలు, రిజర్వేషన్ ప్రయోజనాలు తదితరాలను నిబంధనల ప్రకారం సమీక్షించాలనీ కోరారు. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల జారీకి సహకరించిన అధికారులపై ధ్వజం మెత్తారు. నిజమైన ఆదివాసీ/నా అభ్యర్థుల హక్కులకు అన్యాయం జరగకుండా కుల ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా, కఠినంగా అమలు చేయాలనీ మండి పడ్డారు. ప్రతి ఫిర్యాదును అధికారులు నిర్దిష్ట కాలప రిమితిలో విచారించి, అర్హత లేని ధ్రువీకరణ పత్రాల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ నా కుల ధ్రువీకరణ పత్రాలను అరికట్టి, నిజమైన ఆదివాసీ యువతకు విద్య, ఉద్యోగం,రాజకీయం మరియు రాజ్యాంగ రిజర్వేషన్ ,హక్కులను రక్షించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షుడు తుర్స కృష్ణ బాబు,తాటి రాంబాబు,కేక్కెం శ్యామ్,నాగేష్,కుంజ రమేష్, సంతోష్, బాడిశ నరసింహారావు, కోర్స నరసింహారావు,కోర్స అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి ఆగునున్న ఉచిత ప్రభుత్వ పార్థివ వాహన సేవలు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 19:




తెలంగాణ రాష్ట్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేద మధ్యతరగతి ప్రజల్లో ఎవరైనా చనిపోయినట్లయితే అట్టి మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లాలి అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం. ఇదే అవకాశంగా భావించి ప్రైవేట్ అంబులెన్సులు అధిక మొత్తంలో డబ్బులు తీసుకుంటున్న క్రమంలో అప్పటి ప్రభుత్వం 2016 నవంబర్లో ఈ పార్థి వ వాహనాల సేవలను రాష్ట్రవ్యాప్తంగా 50 వాహనాలతో అందుబాటులోకి తీసుకువచ్చింది . ఈ నిర్వహణ బాధ్యతను ఒక ప్రముఖ కార్పొరేట్ సంస్థకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెండర్ ద్వారా అప్పగించి నిర్వహిస్తుంది. అట్టి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో అండగా నిలుస్తున్న పార్థివ వాహనాల సర్వీసులు ఇకపైన నిలిచిపోయే ప్రమాదం ఉన్నట్లు సమాచారం. గత రెండు సంవత్సరాలుగా పార్థివ వాహనాల నిర్వహణ సంస్థకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానందున వాహనాల సిబ్బందికి జీతం మరియు డీజిల్ వాహన నిర్వహణ ఖర్చులకు నిధులు విడుదల కాలేదు. దానివల్ల సేవలను కొనసాగించడం చాలా కష్టతరంగా మారింది. ఈ వాహనాలలో పని చేసే సిబ్బంది సైతం చాలా పేద మధ్యతరగతి కి చెందినవారు వారికి సైతం నెల నెల రావలసిన జీతాలు సరైన సమయంలో ఇవ్వడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ పొరుగు సేవల ద్వారా సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తామని కేవలం ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుంది. ఇట్టి విషయాన్ని నిర్వహణ సంస్థ అధికారులు చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడంలో గత కొద్దికాలం నుండి జాప్యం జరుగుతుండదముతో వాహన మరమ్మతులకు మరియు సిబ్బంది సకలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో చివరికి నిర్వహణ సంస్థ ప్రభుత్వానికి ఒక నెల నోటీస్ ఇచ్చినట్టు మరియు వాహన సేవలు సెప్టెంబర్ 1వ తేదీ నుండి పూర్తిగా నిలిచిపోయే స్థాయికి వెళ్లనున్నట్టు కీలక సమాచారం. ఇదే తరహాలో 108 మరియు 102 నిర్వహణలకు కూడా నిధుల విడుదలలో జాప్యం జరుగుతుందని, వాటి నిర్వహణ కూడా భవిష్యత్తులో కష్టతరంగా మారుతుందని ఉద్యోగస్తులు అధికారులు తెలుపుచున్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఇటువంటి సేవలను గుర్తించి వారు వారి అప్తులను కోల్పోయి దుఃఖ సాగరంలో ఉన్న సందర్భంలో వారిని ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకుల చేతుల్లో పడి అర్థికంగా భారం పడకుండా సరైన సమయంలో నిధులు విడుదల చేసి ఈ పార్థివ వాహన సేవలను కొనసాగించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# జగిత్యాల చాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రీవం

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 19(తెలంగాణ పత్రిక)



జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల ప్రక్రియ బుధవారం ఏకగ్రీవంగా పూర్తయిశీది.అధ్యక్షులుగా కమటాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా కప్పల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఎలిమిల్ల చంద్రకాంత్, సహాయ కార్యదర్శిగా సామ సునీల్ కుమార్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వీరిని ఎన్నికల కన్వీనర్ పల్లెల రాజయ్య, ఎన్నికల అధికారి పబ్బ శ్రీనివాస్, ఉప ఎన్నికల అధికారులు శ్రీనివాసమూర్తి, పాత సుధాకర్ తదితరులు సన్మానించారు.ఏకగ్రీవ ఎన్నిక జగిత్యాల పట్టణంలోని ఇతర సంఘాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఇది సభ్యుల ఐకమత్యానికి, సంఘ బలోపేతానికి నిదర్శనమని నూతనంగా ఎన్నికైన సభ్యులు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘ సభ్యుల శ్రేయస్సు కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. అనుబంధ సంఘాల ఆలోచనల మేరకు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి, త్వరలో నూతన కార్యవర్గ పరిచయ వేదికను నిర్వహిస్తామని వారు తెలిపారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

**-ఆరుగురిపై కేసు నమోదు.. రూ.9,900 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 52 పేక ముక్కలు స్వాధీనం్న**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ పరిధిలో పేకాట స్థావరంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి ఆకస్మికంగా దాడి చేశారు. కొత్త బస్టాండ్ సమీపంలోని ఆర్టీసీ కార్ వాషింగ్ సెంటర్ వద్ద నమిలికొండ నర్సయ్య కిరాయికి తీసుకున్న ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ అనిల్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పట్టణ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.9,900 నగదు, 6 మొబైల్




ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సామగ్రిని సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ నటేష్ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, వాటికి స్థావరాలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకువచ్చి సహకరించాలని కోరారు.

**నిందితుల వివరాలు**

1. వొల్లాల రమేష్, 47 సంవత్సరాలు, సర్దార్‌నగర్, సిరిసిల్ల. 2. పెరాల కరుణాకర్ రావు, తండ్రి గోపాల్ రావు, 52సంవత్సరాలు, హుజురాబాద్. 3. నమిలి కొండ నర్సయ్య, 41 సంవత్సరాలు, పోతిరెడ్డిపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం. 4. ముత్యాల అఖిల్, 34 సంవత్సరాలు, కోరుట్ల బస్టాండ్ సమీపం, వేములవాడ. 5. మెరుగు లక్ష్మణ్, 48 సంవత్సరాలు, పల్లె నిజామాబాద్, కోనరావుపేట మండలం. 6. గుండా సంతోష్, 43 సంవత్సరాలు, వెంకంపేట, సిరిసిల్ల.

# పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

**-విధి నిర్వహణలో ఆదర్శంగా ఎస్ఐ తాజుద్దీన్.**
**-ప్రశంసా పత్రం అందజేసిన ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్‌లి**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్టు 19:

ములుగు ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టులో పోక్సో కేసుకు సంబంధించి తీర్పు వెలువడింది. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 14/2023 కేసులో నిందితుడికి కోర్టు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 4,200 జరిమానా విధించింది. పోలీసుల వివరాల ప్రకారం.. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో భూజ సెక్షన్లు 354-ఐ, 448, 290, 506తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11(ఆర్) రెడ్ విత్ 12 కింద కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు, ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎస్.వి.పి. సూర్యచంద్ర కళ తీర్పు వెలువరించారు. కేసులో నిందితుడైన లికొండాపూర్ గ్రామానికి చెందిన ల్యాదల్ల రాజనీకాంత్ (20)లికు కోర్టు నేరం రుజువైన నేపథ్యంలో శిక్ష విధించింది. కేసు విచారణ సందర్భంగా పోలీసుల తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి మొదటి దశలో హెడ్ కానిస్టేబుల్ ఏ. బాలయ్య (ఎజ-393) ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, అనంతరం ఎస్ఐ ఎస్‌కే తాజుద్దీన్ దర్యాప్తు నిర్వహించారు. కోర్టు మానిటరింగ్ అధికారిగా డీఎస్పీ శ్రీ కిషోర్ వ్యవహరించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా డి. రామ్‌సింగ్ కేసును వాదించారు. సీడీఓగా వై. శ్రావంతి వ్యవహరించారు. పోక్సో కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు, కోర్టు పర్యవేక్షణ, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పనిచేస్తున్న పోలీసు అధికారులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. విధి నిర్వహణలో ఆదర్శంగా ఎస్ఐ తాజుద్దీన్ ప్రశంసా



పత్రం అందజేసిన ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ విధి నిర్వహణలో నిబద్ధత, సమయపాలన, నిజాయితీ, అంకితభావంతో సేవలందిస్తున్న పసర పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఎస్.కె. తాజుద్దీన్‌ను ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్, ఐపీఎస్ అభినందించారు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ క్రైమ్ నంబర్ 14/2023లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల శిక్ష పడేలా కేసు దర్యాప్తు, న్యాయస్థానంలో కేసు పురోగతి తదితర అంశాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఎస్ఐ తాజుద్దీన్ సేవలను ఎస్పీ ప్రశంసించారు. 30-04-2026న ఈ కేసులో శిక్ష ఖరారైనట్లు ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రజలకు న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ పేర్కొన్నారు. కేసుల దర్యాప్తులో నాణ్యత, న్యాయస్థానాల్లో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు అవసరమైన సహకారం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా పోలీసు శాఖలో మరింత బాధ్యతాయుతమైన సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అన్నారు. ప్రశంసా పత్రం



Kekan Sudhir Ramnath, IPS,
Superintendent of Police,
Mulugu District,
Telangana.

C. No. /SP-CAMP/MLG/2026 Dated: 19.08.2026

LETTER OF COMMENDATION

Sri. SK. TAJUDDIN, SUB-INSPECTOR OF POLICE at PASRA Police Station, Mulugu District, has consistently demonstrated exceptional punctuality, sincerity, and dedication in his duties. His exemplary performance in securing the conviction (02) years on 30.04.2026 in Cr. No. 14/2023 (POCSO Act) of PS VENKATAPUR has been performed outstanding, and his hard work and commitment to service are highly appreciated.

(Kekan Sudhir Ramnath, IPS,)
Superintendent of Police,
Mulugu District,
Telangana.

To,
Sri SK. Tajuddin,
Sub-Inspector of Police,
Pasra Police Station,
Mulugu District.

అందుకున్న ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ అందించిన ఈ గుర్తింపు తనకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, చట్టాన్ని కాపాడుతూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఎస్ఐ తాజుద్దీన్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. పోలీసు శాఖలో ప్రజా సేవకు అంకితమై పనిచేస్తున్న అధికారులకు ఇలాంటి ప్రశంసలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్పి మనన్ బట్ ఐపీఎస్. ములుగు అడిషనల్ ఎస్పీ సదానందం. ములుగు డిఎస్పి రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల తరలింపును సహించేది లేదు

-జగిత్యాల పట్టణ ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఆగస్టు 19

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను కేంద్రీకరిస్తూ, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం జగిత్యాల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం కులవృత్తులు, రైతులు, బలహీన వర్గాలు, విద్యారంగం అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని జీవన్‌రెడ్డి అన్నారు. గురుకులాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసి, వాటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పేరుతో



ఇప్పటికే కొనసాగుతున్న గురుకులాలను తరలించడం సరికాదని, ప్రతి ప్రాంతంలో అవసరమైన చోట పాఠశాల భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల నిర్మాణాల వెనుక కమీషన్ల కోసమే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన బీసీ రిజర్వేషన్ల హామీలను అమలు చేయాలని, బీసీ జనాభా గణనపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న గురుకులాలను యథావిధిగా కొనసాగిస్తూ, నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన నాయకులతో ప్రస్తుత నాయకులకు పోలిక లేదని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వొద్దినేని హరిచరణ్‌రావు, మున్నా, కోరుకంటి రాము, తోట హరీష్, శీలం ప్రవీణ్‌కుమార్, ఆయిల్నేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు బ్యాట్లు అందజేత

నంగునూరు, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):

మాటకు కట్టుబడి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్ గ్రామ క్రీడాకారులను ప్రోత్సహించారు. ఇటీవల కొండంరాజపల్లిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన గట్లమల్యాల క్రికెట్ క్రీడాకారులకు సర్పంచ్ నరేశ్ క్రికెట్ బ్యాట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేశ్ మాట్లాడుతూ.. గ్రామ యువకులు క్రీడల్లో రాణిస్తూ టోర్నమెంట్‌లో విజయం సాధించి గ్రామానికి మంచి



పేరు తీసుకురావడం గర్వకారణమన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అందించిన ప్రోత్సాహానికి క్రికెట్ క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గట్లమల్యాల క్రికెట్ టీమ్ కెప్టెన్ చింటూ గౌడ్ ఆధ్వర్యంలో టీమ్ సభ్యులంతా సర్పంచ్ ఇంగే నరేశ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ సర్పంచ్ అందించిన సహకారం పట్ల గ్రామస్థులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# కోర్టు తీర్పుతో నిజం గెలిచింది: బిఆర్ఎస్ నాయకులు దొడ్డా రమేష్




తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 19

రేగా కాంతారావుపై పెట్టిన కుట్రపూరిత కేసును సరైన ఆధారాలు లేవనే కారణంతో హైకోర్టు కొట్టివేయడం నిజానికి దక్కిన విజయమని, తప్పుడు ప్రచారాలు చేసే వారికి ఇది చెంపపెట్టని భారత రాష్ట్ర సమితి మాజీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ పేర్కొన్నారు. ఉపాధ్యాయు డిగా బోధనానుభవం ఉండి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా రేగా కాంతారావు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని దొడ్డా రమేష్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా గిరిజన ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. గతంలో ఆయనపై వచ్చిన ఆరోపణలను ప్రజాక్షేత్రంలో తన పనితీరుతోనే తిప్పికొట్టారని గుర్తుచేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వచ్చిన కొన్ని వార్తలను ఆసరాగా చేసుకుని రేగా కాంతారావుపై అవాకులు చవాకులు పేలడం సరికాదని హితవు పలికారు. రాజకీయంలో విమర్శలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, నేడు ఒకరి చేతిలో ఉన్న అధికారం రేపు మరొకరి చేతికి మారవచ్చని, అంతిమంగా ప్రజల తీర్పే ప్రధానమని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి పనులపై దృష్టి పెట్టడమే ఆయన శైలి అని కొనియాడారు. సామాజిక మాధ్యమాల్లో పెట్టే సందేశాలు రేగా కాంతారావు స్థాయిని తగ్గించలేవని, ప్రజలతో ఆయనకున్న అనుబంధం, చేసిన సేవలే ఆయన రాజకీయ జీవితానికి ప్రామాణికమని స్పష్టం చేశారు. ఎన్ని విమర్శలు వచ్చినా ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతామని దొడ్డా రమేష్ స్పష్టం చేశారు.

# ఇందిరమ్మగృహప్రవేశం లబ్ధిదారులకు వస్త్రాలు అందజేసిన నాయకులు



కామారెడ్డి ,ఆగస్టు 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో బుధవారం నలుగురు నాగారపు రమ్య రాజు, నిమ్మ అర్చన రమేష్, నర్రాగుల మానేవ్వ శేఖర్, కొడిప్యాక నిరంజన్ గౌడ్, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు నూతన గృహప్రవేశం సందర్భంగా వారికి నూతన వస్త్రాలను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సర్పంచ్ ఐరెని నరసయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చాలని ఆలోచనతో పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. దోమకొండలో 161 మందికి ఇండ్లు మంజూరయ్యాయని అందులో 80 మంది గృహప్రవేశం చేసినట్లు తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం గుర్తించి వారికి ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మంత్రి సీతక్కలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరి గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాములు నర్సింలు బాలరాజు, సుధాకర్, సిద్ధ రాములు, నయీమ్, సంతోష్, రాజయ్య, ప్రతాప్ రెడ్డి తదితరులుజూ పాల్గొన్నారు.

# వెంకటాపురం కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ ఘనంగా జరుపుకున్నారు

-ఫోటోగ్రాఫర్లు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు



వెంకటాపురశీ. (నూగురు ). 19 ఆగస్టు. తెలంగాణ పత్రిక:

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని వెంకటాపురం మండల కేంద్రంలో బుధరం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు జెండా ఎగురవేసి పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ఫోటోగ్రాఫర్లకు మంజూరు చేయాలని కోరారు. తరువాత నూతన కార్యవర్గం ఎన్నిక వెంకటాపురం. వాజేడు. మండలాల ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రెండవసారి చంద్రకళ స్టూడియో సదాశివ ప్రసాదు ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా రాగం సాంబశివరావు. ప్రధాన కార్యదర్శిగా సాంబశివరావు. ఉపాధ్యక్షుడిగా నాగేశ్వర రావు.. వంకాయల రాము. కోశాధికారిగా బంధ రవి బాబు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారుగా శోభన బాబు. బొల్లె నరసింహారావు. మాటూరి సతీష్. ప్రచార కార్యదర్శి వల్లి . ప్రశాంత్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా చెన్నం రాజు. ప్రసాద్. సంగం సాయి. అశోక్ . కిషోర్. గౌరవ అధ్యక్షుడిగా వలస రమేష్. ఎన్నిక అయినట్లు సంఘం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు చిట్యాల రవి. ఆనంద్. రంజిత్. భాను. తదితరులు పాల్గొన్నారు.

# పంచకులాల నూతన కమిటీ ఎన్నిక



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 19.

కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామంలో పంచ కులాల నూతన భవనంలో పంచ కులాలస్తులందరూ కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాండ్ల సతీష్, ఉపాధ్యక్షులుగా భుజంగరావు, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి సందీప్, కోశాధికారిగా మంగలి నాగేష్, సలహాదారులుగా కొండా శ్రీనివాస్ నోముల వార్ శివరాజును నియమించడం జరిగిందని అధ్యక్షులు గాండ్ల సతీష్ తెలిపారు. అనంతరం పంచ కులాల భవనంలో అధ్యక్షులుగా నియమితులైన సతీష్ కు మాజీ సర్పంచ్ సాయిబాబా శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ... పంచ కులాల సమస్యలను పరిష్కరించుటకు నా వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందన్నారు. నూతన కార్యవర్గ సభ్యులతో కలిసి సంఘానికి బలోపేతం చేస్తూ అభివృద్ధి పరచటంలో ముందు ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిబాబా నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అక్రమ నిర్మాణాలపై తగ్గేదేలే వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

-గత పాలకవర్గం అక్రమాలను త్వరలోనే బయటపెడతాం
-9వ వార్డు కౌన్సిలర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
-గత అనుభవంతో సలహాలు సూచనలు ఇస్తారనుకుంటే ప్రజలముందు చులకన అవుతున్నారు
-ఆమ్యామ్యాల అలవాటు గత పాలకవర్గానిదే... మాది పారదర్శక పాలన
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత విమర్శలు చేస్తే సహించేది లేదు
-అక్రమ కట్టడాల వెనుక ఉన్నది ఎవరో వేములవాడ ప్రజలకు తెలుసు
-కలెక్టర్ ఫిర్యాదుల ఆధారంగానే కూల్చివేతలు... ప్రభుత్వ నిబంధనల మేరకే చర్యలు
-ఓర్వలేకే ప్రస్తుత పాలకవర్గంపై ప్రతిపక్షాల దుష్ప్రచారం: మున్సిపల్ చైర్మన్
-నేడు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం



వేములవాడ, ఆగస్టు,19, తెలంగాణ పత్రిక.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గత మున్సిపల్ పాలకవర్గం, అక్రమ నిర్మాణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అనుభవంతో ప్రస్తుత పాలకవర్గానికి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తారని భావిస్తే, పాలకవర్గంపై లేనిపోని నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటువంటి అసత్య ప్రచారాల వల్ల సదరు నాయకులు ప్రజల ముందు చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో జరిగిన అక్రమ కట్టడాలు, ఇచ్చిన అనుమతుల వివరాలను పూర్తి స్థాయిలో బయటకు తీసి ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. గత కొద్దిరోజులుగా ప్రస్తుత పాలకవర్గంపై 9వ వార్డు కౌన్సిలర్ చేస్తున్న అసత్య ప్రచారాలను చైర్మన్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో ఒక నిర్మాణదారునికి మున్సిపాలిటీ నుంచి అనుమతి ఒకచోట ఇస్తే, అతను మరొక చోట నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు రాగానే వెంటనే స్పందించి నోటీసులు జారీ చేశామని, అంతేకాకుండా ఈ నెల 3వ తేదీన ఆ నిర్మాణ అనుమతిని కూడా రద్దు చేయడం జరిగిందని విలేకరులకు వివరించారు. కొంతమంది ఈ అనుమతుల రద్దు తమ వల్లే జరిగిందంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వడంలో తమ పాలకవర్గం ఎలాంటి లోపాయికారీ ఒప్పందాలు చేసుకోలేదని పుల్కం రాజు స్పష్టం చేశారు. గత పాలకవర్గంలో పనిచేసిన వారే ఇటువంటి ఒప్పందాలు చేసుకుని, ఆమ్యామ్యాలకు అలవాటు పడి ఉండవచ్చని చమత్కరించారు. తమకు అలాంటి ఆమ్యామ్యాలు అలవాటు లేదని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం మాత్రమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 11వ వార్డులో జరుగుతున్న అక్రమ కట్టడాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.కొందరు వ్యక్తులు కేవలం వ్యక్తిగత సానుభూతి పొందేందుకే స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలతో విమర్శలు చేస్తున్నారని పుల్కం రాజు మండిపడ్డారు. తమ నేతపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులే అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ ఫిర్యాదుల ఆధారంగానే అధికారులు పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాంటప్పుడు ఒక నిర్మాణదారుడు స్థానిక ఎమ్మెల్యే వల్ల తమకు ప్రాణభయం ఉందని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఈ అక్రమ నిర్మాణాల కుట్ర వెనుక ఎవరి హస్తం ఉందో వేములవాడ పట్టణ ప్రజలందరికీ బాగా తెలుసని చైర్మన్ వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో అనేక అక్రమ కట్టడాలు జరిగాయని, ఆ వ్యవహారాలన్నింటినీ త్వరలోనే పూర్తి ఆధారాలతో సహా బయటకు తీస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో వేములవాడ ప్రజలు లేరని, వారి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉందని విమర్శించారు. వేములవాడ పట్టణాన్ని తమ సొంత కుటుంబంగా భావిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని పుల్కం రాజు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తి సహకారంతో పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు ప్రస్తుత పాలకవర్గంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తమ పాలకవర్గం ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకమైన పాలనను ప్రజలకు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలు కేవలం ప్రభుత్వ నిబంధనలకు లోబడి, చట్టప్రకారమే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

# అర్ధరాత్రి పాము కాటుకు గురైన యువతి ప్రాణాలు కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బంది

-సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అందిస్తూ పెద్ద ఆసుపత్రికి తరలింపు.
-అంబులెన్స్ సిబ్బందిపై ప్రశంసల వెల్లువ.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 19.





అర్ధరాత్రి గాఢనిద్ర పడుకున్న బెడ్ మీదకు వచ్చి చెవి మీద కాటు వేసిన విష సర్పం(కట్లపాము) నిద్ర నుండి తేరుకొని చూసేలోపే పక్కనే ఉన్న మృత్యువును చూసి గుండెల బాదుకుని ప్రాణాలు కాపాడుకోడానికి ఓ యువతి పడ్డ బాధ ప్రాణాపాయ స్థితికి వచ్చింది. వివరాల్లో వెళ్తే ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు (అర్జుపల్లి) గ్రామానికి చెందిన పాయం శిరీష 25 సంవత్సరాలు మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన అంతరం అందరూ పడుకున్నారు.అర్ధరాత్రి సుమారు 1:30 నిమిషాల ప్రాంతాన నల్ల కట్లపాము తను నిద్రిస్తున్న మంచం మీదకు ఎక్కి ఎడమ చెవి మీద కాటు వేయగా ఏదో కరిచినట్లుగా అనిపించడంతో నిద్ర నుండి తేరుకొని చూడగా పక్కనే ఉన్న కట్లపామును చూసి కాటు వేసిన లక్షణాలు కనిపించగా తన సోదరుల సహాయంతో ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి చేరుకొని వైద్యులకు చూపించగా పరీక్షించిన వైద్యులు విషం పరిమాణం శరీరంలో ఇమిడిపోయిందని వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించాలని రిఫర్ చేశారు . విధుల్లో ఉన్న ఏటూరునాగారం అంబులెన్స్ సిబ్బందికి విషయం తెలియగానే వెంటనే ఘటన స్థలానికి వెళ్లి చూడగా పరిస్థితి విషమించి,కనీసం ఆక్సిజన్ అందక,ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉంది,నోటి మాట రాని బాధితురాలిని చూసి వెంటనే ప్రాణవాయువు అందిస్తూ,బీపీ. పల్స్,గుండె వేగాన్ని మానిటరింగ్ చేస్తూ కావాల్సిన మందులు,గ్లూకోసులు అందిస్తూ ఏటూరునాగారం ఆసుపత్రి నుండి జిల్లా ఆసుపత్రి కి తరలించే క్రమంలో ప్రీ హాస్పిటల్ కేర్ అందిస్తూ ప్రతి నిమిషం అప్రమత్తం చేస్తూ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడి ఆసుపత్రికి చేర్పించడంలో అంబులెన్స్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఘటనల్లో అంబులెన్స్ సిబ్బంది పైలట్ కోటి, ఈ ఏం టి శివలింగంప్రసాద్ బాధితురాలి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# సాగర్ నీటి విడుదల కై కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి....జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 19:(తెలంగాణ పత్రిక):-

కృష్ణానది ఎగువ ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టులలో నీరు వచ్చి చేరుతున్నాయని ఆ క్రమంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటి విడుదలకై కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తేవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామ పరిధిలోని గద్దగూడ తండాలో జాతీయ రైతు సంఘం మహాసభల గురించి రైతులకు వివరించారు. జాతీయ మహాసభ జయప్రదానికి రైతులు స్వచ్ఛందంగా స్పందించటం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు నీటిని విడుదల చేసే ప్రయత్నాలు చేయాలని చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగేటట్లుగా చూడాలని రైతులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ని కోరినారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి జూరాల నారాయణపూర్ ప్రాజెక్టులు నిండినాయని ఇంకా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతున్నందువల్ల నీరు వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సి డబ్ల్యూ సి లో ప్రభుత్వానికి రావాల్సిన నీటి వాటాను రాబట్టేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. ఆయకట్టు ప్రాంతంలో బోర్ల కింద భావుల కింద వరి సేద్యం జరుగుతుందని ఈ క్రమంలో చెరువుల్లోని నీరు తగ్గి భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. అందుకే సాగర్ నీటితో చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని అధికారులు ఆ మేరకు సూచనలు చేయాలని ఆయన కోరారు. ఎల్నినో ప్రభావం వచ్చే సంవత్సరం కూడా ఉంటుందని అందుకే సాగుకు నీటిని విడుదల చేయకుండా మంచినీటి కొరకు వినియోగిస్తామని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలిసిందని వారన్నారు. నీటి కోసం రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలో నల్లగొండ పట్టణంలో జరిగే జాతీయ రైతు మహాసభలకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, గ్రామస్తులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143